

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ
తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం
సంప్రదించవలసిన నెం : 9397303326


రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 422 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | గురువారం 15 మే 2025 | వెల : 4/-



# తారకరాముడికే గులాబీ పగ్గాలు

ఇది రెండు పర్యాయాలు తెలంగాణలో అధికారాన్ని చలాయించింది
ముఖ్యమంత్రిగా కేసీఆర్ రెండు పర్యాయాలు తెలంగాణ రాష్ట్రాన్ని పరిపాలించారు
పేరుకు కార్యనిర్వాహక అధ్యక్షుడైనా సరే..
ఇప్పటికీ పార్టీలో పెత్తనం మొత్తం కేటీఆర్‌దే
కొన్ని విషయాలు మినహా.. అన్నింటిలోనూ కేటీఆర్ దే పెత్తనం సాగుతుందని గుసగుసలు

## ఇప్పటికీ పార్టీలో పెత్తనం మొత్తం కేటీఆర్ దే




హైదరాబాద్

తెలంగాణలో ప్రధాన రాజకీయ పార్టీలలో భారత రాష్ట్ర సమితి ఒకటి. ఇది రెండు పర్యాయాలు తెలంగాణలో అధికారాన్ని చలాయించింది. ముఖ్యమంత్రిగా కేసీఆర్ రెండు పర్యాయాలు తెలంగాణ రాష్ట్రాన్ని పరిపాలించారు.. తెలంగాణ ముఖ్యమంత్రిగా మాత్రమే కాదు.. భారత రాష్ట్ర సమితి కి అధ్యక్షుడిగా కేసీఆర్ కొనసాగారు. అధికారం పోయిన తర్వాత కూడా ఆయన అదే స్థానంలోనే ఉన్నారు. ఇక ఆయన కుమారుడు కేటీఆర్ భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడిగా కొనసాగుతున్నాడు. పేరుకు కార్యనిర్వాహక అధ్యక్షుడైనా సరే.. ఇప్పటికీ పార్టీలో పెత్తనం మొత్తం కేటీఆర్ దే. కొన్ని విషయాలు మినహా.. అన్నింటిలోనూ కేటీఆర్ దే పెత్తనం సాగుతుందని గుసగుసలు వినిపిస్తున్నాయి. అయితే ఇటీవల కాలంలో భారత రాష్ట్ర సమితి పగ్గాలు కేటీఆర్ కు అప్పగిస్తారని ప్రచారం జరుగుతోంది. దీనిపై భారత రాష్ట్ర సమితి కీలక నాయకుడు కూడా ఎస్ అనే సమాధానమే చెబుతున్నారు. అయితే కెసిఆర్ కేటీఆర్ ను ఎప్పుడు పార్టీ ప్రెసిడెంట్ చేస్తారు? అనే ప్రశ్నకు మాత్రం ఇంతవరకు సమాధానం లభించడం లేదు. కేటీఆర్ ఒకవేళ పార్టీ ప్రెసిడెంట్ అయితే.. హరీష్ రావు పరిస్థితి ఏమిటి అనే ప్రశ్న కూడా తలెత్తుతోంది. అయితే దీనిపై స్వయంగా హరీష్ రావే క్లారిటీ ఇచ్చారు. భారత రాష్ట్ర సమితిలో కేటీఆర్ కంటే సీనియర్ నాయకుడు హరీష్ రావు. కేటీఆర్ కంటే కూడా మొదటి నుంచి ఆయన ఉద్యమంలో ఉన్నారు. అయితే ఎప్పుడైతే కేటీఆర్ భారత రాష్ట్ర సమితిలో చేరారో.. అప్పట్నుంచి హరీష్ రావుకు సమాంతర నాయకుడిగా ఎదగడం మొదలుపెట్టారు. రెండు పర్యాయాలు అధికారంలో ఉన్నప్పుడు కేటీఆర్ కీలక శాఖలకు - మిగతా3లో



## సింధూ జలాలపై పునఃసమీక్షించండి

- భారత్‌కు పాకిస్థాన్ విజ్ఞప్తి
- సింధూ జలాలు నిలిపివేస్తే పాక్‌లో తీవ్ర దుర్భిక్షం నెలకొంటుంది
- ఈ విషయంలో చర్చించేందుకు పాక్ సిద్ధంగా ఉంది
- ఈ విషయంలో వెనక్కి తగ్గేది లేదని ప్రధాని మోదీ ఇప్పటికే స్పష్టంచేశారు.
- పాక్‌తో చర్చలంటూ జరిగితే ఉగ్రవాదం, పాక్ ఆక్రమిత కశ్మీర్‌పైనే

# మూడేళ్లలోనే కాళేశ్వరం కూలింది

- త్వరలోనే 'గ్రూప్స్' ఉద్యోగ నియామకాలు
  సీఎం రేవంత్‌రెడ్డి
- ప్రాజెక్టుల నాణ్యత విషయంలో ఇంజినీర్లు ఎవరి ఒత్తిళ్లకు లొంగవద్ద
- "ప్రాజెక్టుల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రాష్ట్రానికి ఎప్పుడూ ప్రాధాన్యత ఇచ్చింది.
- కాంగ్రెస్ ప్రభుత్వం 50, 60 ఏళ్ల క్రితం నిర్మించిన ప్రాజెక్టులే ఈనాటికి మనకు నీళ్లు ఇస్తున్నాయి.
- కట్టిన మూడేళ్లలోనే కూలిన ప్రాజెక్టు ప్రపంచంలో మరెక్కడా లేదు
- రూ.లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరంతో అదనంగా వెయ్యి ఎకరాలకు కూడా నీరు అందలేదు



హైదరాబాద్

ప్రాజెక్టుల నాణ్యత విషయంలో ఇంజినీర్లు ఎవరి ఒత్తిళ్లకు లొంగవద్దని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. హైదరాబాద్ జలసౌధ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కొలువుల పండుగ కార్యక్రమంలో నీటిపారుదల శాఖలో ఏఈ, జేటీవో పోస్టులకు ఎంపికైన వారికి సీఎం చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడారు. "ప్రాజెక్టుల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రాష్ట్రానికి ఎప్పుడూ ప్రాధాన్యత ఇచ్చింది. స్వాతంత్ర్యం వచ్చిన తొలి నాళ్లలోనే ఏపీలో భారీ ప్రాజెక్టులకు నెహ్రూ శంకుస్థాపన చేశారు. నెహ్రూ శంకుస్థాపన చేసిన నాగార్జునసాగర్, శ్రీశైలంతోనే మనకు నీళ్లు అందుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం 50, 60 ఏళ్ల క్రితం నిర్మించిన ప్రాజెక్టులే ఈనాటికి మనకు నీళ్లు ఇస్తున్నాయి. నాగార్జున సాగర్, శ్రీరామ్‌సాగర్ ఎన్నో వరదలు, ఉపద్రవాలను తట్టుకుని - మిగతా3లో



# కొత్త రేషన్ కార్డులు వచ్చేశాయోచ్

- తెలంగాణలోని అనేక జిల్లాల్లో కొత్త రేషన్ కార్డులను మంజూరు
- మే నెల నుంచి రేషన్ తీసుకునేందుకు అర్హులంటూ ప్రభుత్వం లబ్ధిదారులు అందరికీ.. మెస్సేజ్‌లు
- కొత్త రేషన్ కార్డు లబ్ధిదారులకు రేషన్ కార్డు నెంబర్‌తో సహా మెస్సేజ్‌లు

హైదరాబాద్

తెలంగాణలో కొత్త రేషన్ కార్డుల కోసం చాలా కుటుంబాలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్నాయి.. అలాంటి వారికి తెలంగాణలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. తెలంగాణలోని అనేక జిల్లాల్లో కొత్త రేషన్ కార్డులను మంజూరు చేసింది. మే నెల నుంచి రేషన్ తీసుకునేందుకు అర్హులంటూ ప్రభుత్వం లబ్ధిదారులు - మిగతా3లో



## అణ్వస్త్ర బెదిరింపులకు వ్యతిరేకం

- కేంద్రమంత్రి జైశంకర్
- ఉగ్రవాదాన్ని భారత్ ఏమాత్రం సహించబోదు
- పాక్‌పై మిలిటరీ చర్యకు కారణాలు చెప్పి.. మద్దతు

# పోలీసుల తప్పులు.. శాఖకు తలనొప్పులు



పలువురు పోలీసులు లంచాలు తీసుకుంటూ శాఖ పరువును బజారుకీడుస్తున్నా కొంతమంది
పలుచోట్ల అధికారులు, సిబ్బంది అడ్డగోలు వసూళ్లు
ఈ ఏడాది అనిశా నమోదు చేసిన 70 కేసుల్లో 14 పోలీసు శాఖవే

హైదరాబాద్

పలువురు పోలీసులు లంచాలు తీసుకుంటూ శాఖ పరువును బజారుకీడుస్తున్నారు. కొంతమంది చేస్తున్న తప్పులకు వేలాదిగా ఉన్న పోలీసులంతా తల వంచుకోవాల్సి వస్తోంది. సూర్యాపేట డీఎస్పీ పార్థసారథి, సీఐ వీరరాఘవులపై తాజాగా అనిశా కేసు నమోదు చేసిన ఉదంతం నేపథ్యంలో పోలీసుశాఖలో పెరిగిపోతున్న అడ్డగోలు వసూళ్ల బాగోతంపై చర్చ మొదలైంది. ఈ ఏడాది జనవరి 1 నుంచి ఇప్పటి వరకు అనిశా 70 కేసులు నమోదు చేయగా అందులో 14 పోలీసుశాఖవే. ఈ కేసుల్లో 19 మంది పోలీసులు అరెస్టయ్యారు. వారిలో హోంగార్డు నుంచి డీఎస్పీ వరకు ఉన్నారు. రూ.ఐదు వేల నుంచి రూ.25 లక్షల దాకా లంచం డిమాండు చేశారు. అనిశా సగటున ఐదు రోజులకు ఒకటి చొప్పున కేసులు నమోదు చేస్తోంది. పోలీసు శాఖలో క్షేత్ర స్థాయి పోస్టులకు డిమాండు ఎక్కువ. లంచాల వసూళ్లకు ఎక్కువ అవకాశం ఉన్న వాటిని మంచి ఆదాయం వచ్చే పోస్టులుగా వ్యవహరిస్తూ ఉంటారు. వాటి కోసం అత్యున్నత స్థాయిలో పైరవీలు ఉంటాయి. గతంలో నాయకులు సిఫార్సు లేఖలు ఇచ్చేవారు. విమర్శలు వెల్లువెత్తడంతో ఇప్పుడు లేఖలు తగ్గించి నోటిమాటగా చెబుతున్నారు. ఇలా వారు సిఫార్సు చేయాలంటే ఖర్చు పెట్టుకోవాల్సిందే. ఈ ఖర్చు ఎంత అన్నది ఆ పోస్టుపై ఆధారపడి ఉంటుంది. అయితే గతంలో కంటే పరిస్థితి కొంత మారినట్లు కనిపిస్తోంది. నాయకులు ఎవరు సిఫార్సు చేసినా సరే సంబంధిత పోలీసుల పూర్వాపరాలు విచారిస్తున్నారు. మరీ అభ్యంతరకరంగా ఉంటే ఆపేందుకు పైస్థాయిలో కనీసం ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసిన వారిలో ఒకరు రూ.25 లక్షలు ఖర్చుపెట్టి పోస్టింగ్ - మిగతా3లో

# ట్రెండింగ్‌లో బాయ్ కాట్ టర్కీ



**న్యూఢిల్లీ :** టర్కీపై భారతీయులు రగిలిపోతున్నారు. పాకిస్తాన్ కు డ్రోన్లు వంటి ఆయుధాలు సరఫరా చేయడమే కాదు..భారత్ కు వ్యతిరేకంగా కుట్రలు చేస్తోంది. పాకిస్తాన్ కు బహిరంగంగా మద్దతు తెలుపుతోంది. దీంతో భారత్ టర్కీతో కఠినంగా ఉండాలని నిర్ణయించుకుంది. టర్కీకి చెందిన న్యూస్ చానల్స్ ను నిషేధించాలని ఇప్పటికే కేంద్రం నిర్ణయించుకుంది. వాణిజ్యాన్ని కూడా తగ్గించుకోవాలని డిసైడయింది. వ్యాపారులు ఇప్పటికే టర్కీ దిగుమతులకు దూరంగా ఉంటున్నారు. 2024లో టర్కీ నుండి భారతదేశం దిగుమతులు సుమారు 3 బిలియన్ డాలర్లు ఉన్నాయి. భారతదేశం నుంచి టర్కీకి 7 బిలియన్ డాలర్లు ఎగుమతులు ఉన్నాయి. మొత్తం ద్వైపాక్షిక వాణిజ్యం 10 బిలియన్ డాలర్లు. టర్కీ నుండి యంత్రాలు, యాపిల్స్ వంటి వ్యవసాయ ఉత్పత్తులు దిగుమతి చేస్తుంది. భారత్ టర్కీకి పెట్రోలియం, ఆటో భాగాలు, వస్త్రాలు ఎగుమతి చేస్తుంది. భారత్-పాకిస్తాన్ ఉద్రిక్తతల సమయంలో పాకిస్తాన్‌కు టర్కీ డ్రోన్లు, సైనిక సాయం) కారణంగా భారతదేశంలో "బాయ్‌కాట్ టర్కీ" నినాదం సోషల్ మీడియాలో ట్రెండ్ అయింది. ఈ బాయ్‌కాట్ ప్రభావం ప్రధానంగా టర్కీ యాపిళ్లపై కనిపించింది. టర్కీ యాపిళ్ల టర్నోవర్ ఒక సీజన్‌లో సుమారు 1000 నుంచి 1200 కోట్ల వరకు ఉంటుంది. బాయ్‌కాట్ కారణంగా దిగుమతులు తగ్గాయి. వ్యాపారులు ఇరాన్, న్యూజిలాండ్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ నుండి యాపిల్స్‌ను దిగుమతి చేసుకుంటున్నారు. భారత్ బాయ్ కాట్ టర్కీ నినాదం టర్కీ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపనుంది. టర్కీ కరెన్సీ లిరాను స్థిరీకరించడానికి అధిక వడ్డీ ప్రభుత్వ బాండ్లపై ఆధారపడిన టర్కీ ఆర్థిక నమూనా అస్థిరంగా ఉంది. టర్కీ స్థూల విదేశీ మారక నిల్వలు దాదాపు 85 బిలియన్ల మాత్మే. అప్పులు , స్వాప్ ఒప్పందాలను లెక్కించిన తర్వాత, నికర నిల్వలు సున్నాకి దగ్గరగా లేదా ప్రతికూలంగా ఉంటాయని చెబుతున్నారు. అంటే చాలా స్వల్పమే వాస్తవ నిల్వలు ఉంటాయి. లిరాను డాలర్లుగా మార్చడం: 30 మిలియన్ల పౌరులు ఒక్కొక్కరు సగటున వి500 మార్పిడి చేసుకుంటే, సెంట్రల్ బ్యాంక్ దాదాపు తక్షణమే వి15 బిలియన్ల నిల్వలను కోల్పోతుంది. లిరా అపూర్వమైన పతనాన్ని ఎదుర్కొంటుంది. టర్కిష్ బ్యాంకింగ్ వ్యవస్థ మొత్తం డిపాజిట్లలో దాదాపు వి450 బిలియన్లను కలిగి ఉంది. కేవలం 5% మంది డిపాజిటర్లు భయాందోళనకు గురై తమ డబ్బును ఉపసంహరించుకుంటే, అది రోజుల్లోనే వి22.5 బిలియన్లు పోతుంది, అందుబాటులో ఉన్న నిల్వలలో సగానికి పైగా తగ్గిపోతుంది.టర్కీ టూరిజంకు భారతీయుల కాంట్రిబ్యూషన్ ఎక్కువే. అక్కడ హెయిర్ ట్రాన్స్ ప్లాంటేషన్ కు వెళ్తూంటారు. ఇప్పుడు చాలా మంది మానేసే అవకాశాలు ఉన్నాయి. ఉగ్రవాద దేశానికి మద్దతు విషయంలో ప్రపంచదేశాలు..టర్కీని దూరం పెడితే సమస్యలు ఎదుర్కొనే అవకాశం ఉంది.

# అమెరికాకు ఇజ్రాయిల్ వార్నింగ్
## భారత్, పాకిస్తాన్ మధ్యజోక్యం వద్దు



**న్యూఢిల్లీ :** మొన్నటిదాకా భారత్-పాక్ గొడవతో తమకేమీ సంబంధం లేదన్న అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్, కాల్పుల విరమణ కాగానే, మాటమార్చారు. ఇదంతా తనవల్లే అంటున్నారు. ట్రంప్ వ్యాఖ్యలను భారత్ ఖండించినా, ఆయన వైఖరిలో మాత్రం మార్పు రాలేదు. క్రెడిట్ కోసం తెగ ఆరాటపడుతున్నారు. ఇటీవల సౌదీలోని రియాద్‌లో జరిగిన ఇన్వెస్ట్‌మెంట్ ఫోరమ్‌లోనూ ట్రంప్ ఇలాగే మాట్లాడారు. భారత్-పాకిస్తాన్ మధ్య కాల్పుల విరమణ తర్వాత, ట్రంప్ ప్రతిచోటా దాని క్రెడిట్ తీసుకుంటున్నారు. తన సౌదీ పర్యటన సమయంలో తన ప్రసంగంలో తనను తాను ప్రశంసించుకున్నాడు. భారత్-పాకిస్తాన్ శాంతికి ఘనతను తీసుకున్నాడు. అంతే కాదు, కాశ్మీర్ సమస్యను పరిష్కరిస్తానని కూడా ట్రంప్ అన్నారు. ఆ తరువాత అతనికి భారత ప్రభుత్వం నుండి తగిన సమాధానం వచ్చింది. అయితే తాజాగా ట్రంప్ తీరుపై అమెరికాకు అత్యంత సన్నిహిత మిత్రుడు ఇజ్రాయెల్ తిరస్కరిస్తోంది.ట్రంప్ శాంతికర్తగా ఉండటానికి ఆసక్తిగా ఉన్నారు. ఉక్రెయిన్-రష్యా యుద్ధం, హౌతీలు-సిరియా, భారత్-పాకిస్తాన్‌లో శాంతి కోసం అనేక ఒప్పందాలు, చర్చలు జరుగుతున్నాయి. హమాస్- ఇజ్రాయెల్ మధ్య కాల్పుల విరమణ తీసుకురావడానికి ఆయన హమాస్‌తో ప్రత్యక్ష చర్చలు కూడా ప్రారంభించారు. ఈ నేపథ్యంలోనే ట్రంప్ తీరుపై ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి నెతన్యాహు ఆగ్రహం వ్యక్తం చేశారు. అమెరికాకు స్పష్టమైన సందేశం ఇచ్చారు.కాల్పుల విరమణకు మధ్యవర్తిత్వం వహించడానికి అమెరికా నిరంతర ప్రయత్నాల తర్వాత, ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు గాజాలో ఇజ్రాయెల్ తన యుద్ధాన్ని ఆపడానికి "ఎటువంటి మార్గం" లేదని అన్నారు. బందీలను విడుదల చేయడానికి ఒప్పందం కుదిరినప్పటికీ, హమాస్ అంతమయ్యే వరకు తన ప్రచారం కొనసాగుతుందని ఆయన అన్నారు.

ట్రంప్ మధ్యప్రాచ్యానికి వచ్చిన రోజున గాజాలోని రెండు ఆసుపత్రులపై ఇజ్రాయెల్ వైమానిక దాడులు చేసింది. ఇందులో కనీసం ఎనిమిది మంది మరణించారు. డజన్ల కొద్దీ గాయపడ్డారునెతన్యాహు వ్యాఖ్యలు కాల్పుల విరమణ చర్చలను క్లిష్టతరం చేసే అవకాశం ఉంది. సోమవారం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు హమాస్ చేసిన సంజ్ఞ ద్వారా ఈ చర్చలు పునరుద్ధరించారు. హమాస్ అమెరికన్ బందీలను విడుదల చేసినప్పుడు మాత్రమే ముందడుగు పడనుంది. ట్రంప్ ప్రస్తుతం మధ్యప్రాచ్య పర్యటనలో ఉన్నారు. తన పేరుకు మరో కాల్పుల విరమణను క్రెడిట్ తీసుకోవాలని ఆశిస్తున్నారు.అదే సమయంలో, నెతన్యాహు వైఖరి ఆయనకు, ట్రంప్ కు మధ్య పెరుగుతున్న అంతరాన్ని సూచిస్తుంది. ఈ పరిణామాలను చూస్తుంటే, అమెరికా-ఇజ్రాయెల్‌కు ఈ విధంగా సహాయం చేస్తూనే ఉంటుందా లేదా దానిలో కోత విధిస్తుందా అనేది ఆసక్తికరంగా మారింది.

# యూపీలో సెమీ కండక్టర్ యూనిట్‌కు ఆమోదం

**ఢిల్లీ:** ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. ఉత్తర ప్రదేశ్‌లో సెమీ కండక్టర్ యూనిట్ ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. ప్రపంచవ్యాప్తంగా డిమాండ్ ఉన్న సెమీకండక్టర్ పరిశ్రమ ఇప్పుడు భారత్‌లోనూ రూపుదిద్దుకుంటోంది. ఇప్పటికే దేశంలో ఐదు సెమీకండక్టర్ యూనిట్లు నిర్మాణ దశలో ఉండగా ఆరో యూనిట్‌గా ఇది ఏర్పాటవుతోంది.

**రూ.3706 కోట్ల వ్యయంతో..**


హెచ్‌సీఎల్, ఫాక్స్‌కాన్ సంయుక్త భాగస్వామ్యంతో యూపీలోని జెవార్ ఎయిర్‌పోర్టు సమీపంలో ఈ కొత్త సెమీ కండక్టర్ యూనిట్ ఏర్పాటు కానుంది.రూ.3706 కోట్ల వ్యయంతో దీన్ని ఏర్పాటు చేస్తున్నారు. 2027 నాటికి ఈ



యూనిట్ నిర్మాణం పూర్తయి ఉత్పత్తిని మొదలుపెట్టనుంది. ఇక్కడ మొబైల్ ఫోన్లు, లాప్‌టాప్‌లు, ఆటోమొబైల్స్, పర్సనల్ కంప్యూటర్స్ వంటి ఎలక్ట్రానిక్ పరికరాల్లో వినియోగించే చిప్‌లను ఇక్కడ ఉత్పత్తి చేయనున్నారు. ప్రతి నెలా 3.6 కోట్ల యూనిట్లను తయారు చేసే సామర్థ్యంతో ఈ భారీ యూనిట్‌ను ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికే గుజరాత్, అస్సాం రాష్ట్రాల్లో ఐదు సెమీకండక్టర్ యూనిట్లు నిర్మాణ దశలో ఉన్నాయి. ఇక కేంద్ర కేబినెట్ ప్రకటించిన నిర్ణయాల్లో బెంగళూరు, నోయిడా ప్రాంతాల?లో డిస్‌ప్లే చిప్స్ హబ్‌ల ఏర్పాటు ఉంది. అలాగే తిరుపతి ఐఐటీ విస్తరణకు కూడా కేంద్ర మంత్రి వర్గం ఆమోదం తెలిపింది.

# నౌకలో 21 మంది పాక్ సిబ్బంది.. ఆ పోర్టులో హైఅలర్ట్!

**ఇంటర్నెట్ డెస్క్:** భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో దేశవ్యాప్తంగా అన్ని ఓడరేవుల వద్ద భద్రతను కట్టుదిట్టం చేసిన విషయం తెలిసిందే. ఈనేపథ్యంలో ఒడిశాలోని పరదీప్ పోర్టుకు వచ్చిన ఓ షిప్ కలకలం రేపింది. అందులో 21 మంది పాకిస్థాన్ సిబ్బంది ఉన్నట్లు అధికారులు గుర్తించడమే అందుకు కారణం. దీంతో ఆ పోర్టులో భద్రతను పెంచారు. ఆ ప్రాంతంలో హైఅలర్ట్ ప్రకటించారు. బుధవారం ఉదయం దక్షిణ కొరియా నుంచి సింగపూర్ మీదుగా ఓ నౌక పరదీప్ పోర్టుకు చేరింది. 'ఎమ్‌టీ సైరెన్ %××%' పేరుతో ఉన్న ఈ షిప్‌లో మొత్తం 25 మంది సిబ్బంది ఉన్నారు. ఇది ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ సంస్థ కోసం ముడి చమురును తీసుకొచ్చింది. తనిఖీలు చేపట్టగా సిబ్బందిలో 21 మందిని పాకిస్థానీయులుగా గుర్తించారు. ఉద్రిక్తతలు తగ్గాలంటే భారత్-పాకిస్థాన్ కలిసి డిన్నర్ చేయాలి.. ట్రంప్ నోట మళ్లీ అదే పాట ఇమిగ్రేషన్ డిపార్ట్‌మెంట్ నుంచి దీనిగురించి సమాచారం అందడంతో వెంటనే ఒడిశా మెరైన్ పోలీసులు, సీఐఎస్ఎఫ్ భద్రతా సిబ్బంది అప్రమత్తమయ్యారు. పోర్టులో భద్రతను మరింత పెంచినట్లు మెరైన్ పోలీసు స్టేషన్ ఇన్‌స్పెక్టర్ బబితా దుహేరి తెలిపారు. భారత్-పాక్ మధ్య ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో



ఓడరేవు ప్రాంతంలో హైఅలర్ట్ ప్రకటించి పరిస్థితిని సమీక్షిస్తున్నారు. ప్రస్తుతం ఈ నౌక పోర్టుకు 20 కి.మీ. దూరంలోని 'పీఎం బెర్త్' వద్ద లంగర్ వేసి ఉంది. ఇందులో 11,350 మెట్రిక్ టన్నుల ముడి చమురు ఉన్నట్లు అధికారులు తెలిపారు. ముడి చమురు అన్‌లోడింగ్ పూర్తయ్యే వరకూ 25 మంది సిబ్బంది నౌకను వీడకుండా భద్రతా ఏర్పాట్లుచేసినట్లు పోలీసు అధికారులు తెలిపారు.

## సింధూ జలాలపై పునఃసమీక్షించండి



**ఢిల్లీ:** సింధూ జలాల ఒప్పందం నిలిపివేత వల్ల జరిగే నష్టం ఏంటో పాకిస్థాన్‌కు తెలుసొచ్చింది. మొన్నటి వరకు ఈ అంశంలో తీవ్ర స్వరంతో మాట్లాడిన దాయాది ఇప్పుడు ఆత్మరక్షణలో పడినట్లు తెలుస్తోంది. కాల్పుల విరమణకు అంగీకరించిన భారత్.. సింధూ జలాల విషయంలో వెనక్కి 'తగ్గేదే లే' అని ప్రకటించడంతో ఇప్పుడు కాళ్ల బేరానికి వచ్చింది. నిర్ణయాన్ని పునఃసమీక్షించుకోవాలంటూ కోరింది. ఈ మేరకు భారత ప్రభుత్వానికి లేఖ రాసింది. సింధూ జలాలు నిలిపివేస్తే పాక్‌లో తీవ్ర దుర్భిక్షం నెలకొంటుందంటూ భారత జలశక్తి మంత్రిత్వ శాఖకు పాక్ జలవనరుల శాఖ లేఖ రాసినట్లు సమాచారం. ఈ విషయంలో చర్చించేందుకు పాక్ సిద్ధంగా ఉందని పేర్కొంది. ప్రోటోకాల్‌లో భాగంగా ఈ అంశాన్ని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు పంపినట్లు తెలుస్తోంది. అయితే, రక్తం, నీరు రెండూ కలిసి ప్రవహించలేవంటూ ఈ విషయంలో వెనక్కి తగ్గేది లేదని ప్రధాని మోదీ ఇప్పటికే స్పష్టంచేశారు. పాక్‌తో చర్చలంటూ జరిగితే ఉగ్రవాదం, పాక్ ఆక్రమిత కశ్మీర్‌పైనే అని పేర్కొన్నారు.

**ఏమిటీ ఒప్పందం..?**

పహల్గాంలో పర్యటకులపై ఉగ్రదాడి అనంతరం సింధూ జలాల ఒప్పందం నుంచి వైదొలుగుతున్నట్లు భారత్ ప్రకటించిన సంగతి తెలిసిందే. సింధూ, దాని ఉపనదుల జలాలను పంచుకోవడానికి వరల్డ్ బ్యాంకు మధ్యవర్తిత్వంలో భారత్, పాకిస్థాన్ మధ్య ఒప్పందం 1960లో కుదిరింది. ఈ ఒప్పందంపై అప్పటి భారత ప్రధాని నెహ్రూ, పాకిస్థాన్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్ సంతకాలు చేశారు. ఈ డీల్ ప్రకారం సింధు ఉప నదుల్లో తూర్పున పారే రావి, బియాస్, సట్లెజ్ నదులపై భారత్ కు హక్కులు లభించాయి. సింధూ నదితోపాటు దాని పశ్చిమ ఉపనదులైన జీలం, చీనాబ్‌లపై పాకిస్థాన్‌కు హక్కులు దక్కాయి. ఉగ్రదాడి అనంతరం పాకిస్థాన్‌కు బుద్ధి చెప్పేందుకు సింధూ నదీ జలాల ఒప్పందాన్ని రద్దు చేసింది.

## ఫడ్నవిస్‌ను కలిసిన రోహిత్

**ముంబై :** టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ మహారాష్ట్ర ముఖ్యమంత్రిని కలిశాడు. ఆ ఫొటోలు సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతున్నాయి. టెస్టు క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన తర్వాత రోహిత్ ఇలా మహారాష్ట్ర సీఎంను కలవడంపై రకరకాల ఊహాగానాలు వినిపిస్తున్నాయి. కొంపదీసి హిట్‌మ్యాన్ బీజేపీలో చేరి పొలిటికల్ ఎంట్రీ ఇవ్వడం లేదు కదా అంటూ నెటిజన్లు పోస్టులు చేస్తున్నారు.ముంబైలోని ముఖ్యమంత్రి నివాసంలో సీఎం దేవేంద్ర ఫడ్నవీస్‌ను రోహిత్ శర్మ బుధవారం కలుసుకున్నాడు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి, రోహిత్ శర్మ కాసేపు భేటీ అయ్యారు. దీనికి సంబంధించిన ఫొటోలను సీఎం ఫడ్నవీస్ నేరుగా సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. దాంతో పాటు రోహిత్ శర్మ నూతన అధ్యాయంలో విజయం సాధించాలని కోరుకుంటున్నా అంటూ పేర్కొన్నారు"నా అధికారిక నివాసమైన వర్షలో రోహిత్ శర్మను కలుసుకోవడం, మాట్లాడటం చాలా సంతోషాన్ని ఇచ్చింది. టెస్టు క్రికెట్‌కు రిటైర్మెంట్ పలికిన సందర్భంగా ఆయనకు అభినందనలు తెలిపాను. తన నూతన అధ్యాయంలో సక్సెస్ సాధించాలని కోరుకుంటున్నాను" అని సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.రిటైర్మెంట్ తర్వాత రోహిత్ శర్మ ఇలా మహారాష్ట్ర సీఎంను కలవడం పలు ఊహాగానాలకు దారి తీస్తోంది. కెరీర్‌కు గుడ్ బై చెప్పిన తర్వాత ఎంతోమంది క్రికెటర్లు రాజకీయాల్లో చేరారు. ప్రస్తుత టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ కూడా బీజేపీలో చేరి ఎంపీగా గెలిచాడు. ఆ బాటలోనే ఇప్పుడు రోహిత్ శర్మ వెళ్తున్నాడని అనుకుంటున్నారు. కానీ రోహిత్ శర్మ టీ20, టెస్టులకు మాత్రమే రిటైర్మెంట్ ఇవ్వగా.. వన్డే క్రికెట్‌లో ఇంకా కొనసాగుతున్నాడు.2013లో టెస్టు క్రికెట్‌లో అడుగుపెట్టిన రోహిత్ శర్మ 2025 వరకూ కొనసాగాడు. ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్‌కు కొద్ది రోజుల ముందే తన రిటైర్మెంట్‌ను ప్రకటించాడు. ఓవరాల్‌గా టీమిండియా తరఫున 67 టెస్టు మ్యాచ్‌లు ఆడిన హిట్ మ్యాన్ 4301 పరుగులు చేశాడు. 40.57 యావరేజ్‌తో 12 సెంచరీలు, 18 హాఫ్ సెంచరీలు నమోదు చేశాడు.

## అణ్వస్త్ర బెదిరింపులకు వ్యతిరేకం



**ఇంటర్నెట్‌డెస్క్:** ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్నందుకు పాక్‌పై భారత్ ఇప్పటికే దౌత్య చర్యలు తీసుకున్న విషయం తెలిసిందే. ఇప్పుడు దాయాదిపై ద్వైపాక్షికంగా ఒత్తిడి తెచ్చేందుకు భారత్ సిద్ధమైంది. ఈ క్రమంలోనే కేంద్రం పలు దేశాల రాయబారులు, విదేశాంగమంత్రులకు ప్రత్యేక బ్రీఫింగ్ ఇస్తోంది. ఇందులో భాగంగా కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ ఆపరేషన్ సిందూర్‌పై ఆస్ట్రియా విదేశాంగశాఖ మంత్రి బీట్ మెయిన్ల్-రైసింగర్‌తో ఫోన్‌లో చర్చలు జరిపారు. పాక్‌లోని ఉగ్రవాద స్థావరాలపై దాడుల గురించి మాట్లాడుతూ.. ఉగ్రవాదాన్ని భారత్ ఏమాత్రం సహించబోదని స్పష్టం చేశారు. ఉగ్రవాదానికి, అణ్వస్త్ర బెదిరింపులకు వ్యతిరేకమనే అంశాలపై ఇరువురు ఏకాభిప్రాయానికి వచ్చినట్లు జైశంకర్ సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. రష్యా- ఉక్రెయిన్ మధ్య కొనసాగుతున్న యుద్ధం గురించీ తాము చర్చలు జరిపినట్లు వెల్లడించారు. ఇందులో భాగంగానే మంగళవారం జైశంకర్ ఆస్ట్రేలియా విదేశాంగ మంత్రి పెన్నీ వాంగ్‌తోనూ ఫోన్‌లో మాట్లాడారు. భారత్ ఉగ్రవాదాన్ని ఏ మాత్రం సహించదని వారికి తెలియజేశారు. ఇతర ప్రపంచ దేశాల ప్రతినిధులతో చర్చించారు. పాక్‌పై మిలిటరీ చర్యకు కారణాలు చెప్పి.. మద్దతు కొనసాగించాలని కోరారు. ఆపరేషన్ సిందూర్ అనంతరం పాక్‌పై భారత్ చేపట్టిన చర్యల గురించి చైనా, అమెరికా, జపాన్, జర్మనీ, యూకే, రష్యా వంటి 70 దేశాల దౌత్యాధికారులకు భారత్ వివరించింది. ఉగ్రవాద నిర్మూలనలో భారత్ వేసిన ముందడుగు, అనంతరం చోటుచేసుకున్న పరిణామాల వివరాలను వారికి తెలియజేసింది.

## గూగుల్ క్రోమ్ యూజర్లకు కేంద్రం వార్నింగ్..

గూగుల్ క్రోమ్ బ్రౌజర్ వాడుతున్న విండోస్, మాక్ యూజర్లను కేంద్రం హెచ్చరించింది. గూగుల్ క్రోమ్‌లో పలు లోపాలు ఉన్నాయని.. వాటిని హ్యాకర్స్‌కు అవకాశంగా మారే అవకాశం ఉందని కేంద్ర ప్రభుత్వంలో నడిచే కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ పేర్కొంది. విండోస్ ఆపరేటింగ్ సిస్టమ్, మ్యాక్ యూజర్స్‌తో పాటు మ్యాక్ యూజర్లు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. గూగుల్ క్రోమ్‌లోని లోపాలతో ఆయా కంప్యూటర్స్ హ్యాకర్ల బారినపడే ప్రమాదం ఉంటుందని చెప్పింది. సమాచారాన్ని తస్కరించే అవకాశాలుంటాయని పేర్కొంది. హ్యాకర్స్ నుంచి తప్పించుకునేందుకు యూజర్లు తప్పనిసరిగా క్రోమ్‌ని అప్‌డేట్ చేయాలని సూచించింది. క్రోమ్ సెక్యూరిటీ ప్యాచ్‌లు వస్తే.. వెంటనే అప్‌డేట్ చేయాలని చెప్పింది. ముఖ్యంగా.. 136.0.7103.48/49కి ముందు వెర్షన్ గూగుల్ క్రోమ్‌ని వాడుతున్నట్లయితే తప్పనిసరిగా అప్‌డేట్ చేయాలని చెప్పింది. విండోస్, మ్యాక్ ఓఎస్‌లోయూజర్లు తప్పనిసరిగా అప్‌డేట్ చేయాలని తెలిపింది. హెచ్‌టీఎంఎల్‌లో హీప్ బఫర్ ఓవర్‌ఫ్లో, అవుట్ ఆఫ్ బౌండ్స్ మెమరీ యాక్సెస్, DevToolsలో లోపాల కారణంగా హ్యాకర్లు వాటిని సద్వినియోగం చేసుకోవచ్చని పేర్కొంది. దాంతో సున్నితమైన డేటాను యాక్సెస్ చేయడంతో పాటు సిస్టమ్‌ని వారి నియంత్రణలోకు తీసుకునే అందుకు అవకాశం ఉందని హెచ్చరించింది. అలాగే, లినక్స్ ఓఎస్‌లో గూగుల్ క్రోమ్ 136.0.7103.59 వర్షన్లకు ముందు వాడే వారంతా లేటెస్ట్ బ్రౌజర్‌కు మారాలని లేకపోతే.. అప్‌డేట్ చేసుకోవాలని సూచించింది. ఈ విషయంలో గూగుల్‌కు సమాచారం అందడంతో సెక్యూరిటీ ప్యాచ్‌లు విడుదల చేసిందని తెలిపింది.

# సిటీలో ట్రాఫిక్ చెక్

**హైదరాబాద్ :** బేగంపేట ఫ్లైఓవర్ వద్ద తరచుగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించడానికి బల్దియా రూ.14.6 కోట్లతో మరమ్మతులు చేపట్టనుంది. ఈ మేరకు టెండరు నోటి ఫికేషన్‌ను విడుదల చేసింది. అలాగే.. కంటోన్మెంట్‌లోని ఆర్.కె.పురం ఆర్వోబీ మరమ్మతులకు కూడా టెండరు నోటిఫికేషన్ జారీ చేయబడింది. ఈ రెండు పనులను ఏడాదిన్నరలో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. పనులు జరుగుతున్న సమయంలో వంతెనపై వాహనాల రాకపోకలు నిలిపివేయాల్సి ఉంటుంది.. కాబట్టి ట్రాఫిక్ మళ్లింపు చర్యలు చేపట్టాల్సి ఉంటుంది.బేగంపేట ఫ్లైఓవర్ వద్ద తరచుగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించడానికి.. బల్దియా రూ.14.6 కోట్లతో మరమ్మతులు చేపట్టనుంది. ఈ మేరకు ప్రాజెక్టుల విభాగం టెండరు నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. దీంతోపాటు.. కంటోన్మెంట్‌లోని ఆర్.కె.పురం ఆర్వోబీ మరమ్మతులకు కూడా టెండరు నోటిఫికేషన్ జారీ చేయబడింది. ఈ రెండు పనులను ఏడాదిన్నరలో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. పనులు జరుగుతున్న సమయంలో వంతెనపై వాహనాల రాకపోకలు నిలిపివేయాల్సి ఉంటుంది.. కాబట్టి ట్రాఫిక్ మళ్లింపు చర్యలు చేపట్టాల్సి వస్తుంది.బేగంపేట రైల్వే స్టేషన్ వద్ద ఈ ఫ్లైఓవర్‌కు 1980లో అప్పటి ముఖ్యమంత్రి టి. అంజయ్య శంకుస్థాపన చేశారు. ఇది మూడు సంవత్సరాలలో పూర్తయింది. సికింద్రాబాద్ , బేగంపేట మధ్య ప్రయాణ సౌలభ్యం పెరిగినప్పటికీ.. రద్దీ రోజురోజుకూ పెరగడంతో కొన్ని సంవత్సరాల తర్వాత పాత సీఎం క్యాంపు కార్యాలయం నుండి ఆర్వోబీని అనుసంధానం చేస్తూ మరొక వంతెనను నిర్మించారు. అయితే.. 40 సంవత్సరాల నాటి పిల్లర్ల మధ్య స్లాబుల అంచులు దెబ్బతినడం, స్లాబుల మధ్య దూరం పెరగడం .. పిల్లర్లపై బేరింగులు దెబ్బతినడంతో వంతెన ప్రమాదకరంగా మారింది. బేరింగులను మార్చి స్లాబులు.. గడ్డర్లను సరిచేస్తారు, అలాగే ఇంజెక్షన్ విధానంలో ఫైన్ సిమెంటును దెబ్బతిన్న కాంక్రీటు దిమ్మెల్లోకి పంపి మైక్రో కాంక్రీటింగ్‌తో పగుళ్లకు మరమ్మతులు చేస్తారు.బేగంపేట ఆర్వోబీ కింద రెండు నిరాశ్రయుల కేంద్రాలు ఉన్నాయి.. వాటిలో దాదాపు 200 మంది ఆశ్రయం పొందుతున్నారు. మరమ్మతుల సమయంలో వారిని ఇతర కేంద్రాలకు తరలించాలని కోరుతూ బల్దియా ఇంజనీర్లు అర్బన్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ (యుసిడి) అధికారులకు లేఖ రాశారు. రెండేళ్లపాటు ఆ కేంద్రాలను ఇతర ప్రాంతాల్లో నిర్వహించడం లేదా పూర్తిగా తొలగించే మార్గాలను జిహెచ్ఎంసి పరిశీలిస్తోంది.ఈసిఐఎల్ , సైనిక్‌పురిని కంటోన్మెంట్‌తో కలిపే ఆర్.కె.పురం ఆర్వోబీ కూడా చాలా సంవత్సరాల క్రితం నిర్మించినదే. పగుళ్లు , స్లాబుల మధ్య దూరం పెరగడంతో వాహనాల రాకపోకలకు సమస్యగా మారింది. లాలాపేట, అడిక్‌మెట్ ఆర్వోబీల మాదిరిగానే ఆర్.కె.పురం ఆర్వోబీకి కూడా రూ.4.6 కోట్లతో మరమ్మతులు నిర్వహిస్తామని జిహెచ్ఎంసి అధికారులు తెలిపారు. ఈ మరమ్మత్తులు పూర్తయితే.. ఈ ప్రాంతాలలో వాహనాల రాక పోకలు సురక్షితంగా.. సజావుగా సాగుతాయని భావిస్తున్నారు.



# మెడికల్ కాలేజీలకు రేటింగ్

**హైదరబాద్ :** దేశంలోని మెడికల్ కాలేజీల ర్యాంకింగ్స్ కోసం ఇప్పటివరకు ప్రత్యేకంగా ఒక వ్యవస్థ అంటూ లేదు. కేంద్ర మానవవనరుల శాఖ ఆధ్వర్యంలోని నేషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్ (ఎన్ఐఆర్ఎఫ్) చేసే సర్వేనే ఇన్నాళ్లు దేశంలోని అన్ని విద్యాసంస్థలకు ప్రామాణిక రేటింగ్, ర్యాంకింగ్‌గా ఉంటూ వస్తోంది.అయితే ఇటీవల ఈ ర్యాంకింగ్ విధానంపైనా పలువురు పెదవివిరుస్తున్నారు. ఎన్ఐఆర్ఎఫ్ ర్యాం కింగ్స్ అంత సమగ్రంగా ఉండటం లేదనే ఆరోపణలు వస్తున్నాయి. పలు ప్రైవేట్ కాలేజీలు ఈ ర్యాంకింగ్ విధానంపై సర్వే చేసే ప్రొఫెసర్లను మేనేజ్ చేస్తూ స్థాయి లేకపోయినా అత్యుత్తమ ర్యాంకింగ్స్ ఉన్నట్లుగా చూయించుకుంటున్నాయనే ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు.ఏపీలో ఓ ప్రముఖ ప్రైవేటు ఇంజినీరింగ్ యూనివర్సిటీ ఇదే పంథా అనుసరిస్తూ ర్యాంకింగ్స్ నిర్ధారించేందుకు వచ్చే ప్రొఫెసర్లకు లంచాలు ఇస్తూ సీబీఐకి దొరికిపోయిన ఘటన సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. ఎన్ఐఆర్ఎఫ్ ప్రైవేటు మెడికల్ కాలేజీలకు తప్పనిసరి కాదు..ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్ ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో తప్పనిసరి అయినా ప్రైవేటు మెడికల్ కాలేజీలు ఇందులో పాల్గొనాలనే నిబంధన లేదు. అందుకే ప్రైవేటు మెడికల్ కాలేజీలు ఈ ర్యాంకింగ్ సిస్టంకు దూరంగా కూడా ఉంటున్నాయి. రాష్ట్రం నుంచి ఈ ర్యాంకింగ్ వ్యవస్థలోకి కేవలం 3 ప్రైవేటు మెడికల్ కాలేజీలు మాత్రమే పాల్గొనగా అందులో ఒక్క కాలే జీ కూడా టాప్ 100ర్యాంకింగ్స్‌లో లేదు.ఉస్మానియా మెడికల్ కాలేజీ మాత్రమే దేశంలో 48వ ర్యాంకులో నిలిచి సత్తాచాటింది. ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్ మెడికల్ కాలేజీలకు సరిపోయే విధంగా లేవని నేషనల్ మెడికల్ కౌన్సిల్ (ఎన్ఎంసీ) భావిస్తోంది. దీనికి తోడు కచ్చితంగా ప్రతీ మెడికల్ కాలేజీ కూడా తమ కాలేజీ ర్యాంకింగ్ విధానాన్ని అందరికీ తెలిపేందుకు ఈ సర్వేలో పాల్గొనాలనే నిబంధన ప్రవేశపెట్టడం ద్వారా మెరుగైన వైద్యవిద్యకు అవకా శం ఏర్పడుతుంది.థర్డ్ పార్టీ సర్వే వల్ల డొల్ల కాలేజీలను గురించి విద్యార్థులు తెలుసుకునేందుకు అవకాశం ఏర్పడుతుంది. వైద్యవి ద్యను మరింత బలోపేతం చేసేందుకు, వైద్య విద్యార్థులు తమ ర్యాంకును బట్టి మరింత మెరుగైన కాలేజీని ఎంపిక చేసుకునేందుకుగాను అత్యుత్తమ ర్యాంకింగ్, రేటింగ్ ఇచ్చేందుకు గాను థర్డ్ పార్టీ విధానాన్ని అత్యంత కచ్చితత్వంతో అమలులోకి తీసుకొచ్చేందుకు ఎన్ఎంసీ నిర్ణయించింది.ఇందుకుగాను 11 ప్రమాణాలు, 78 నిబంధనలతో ర్యాంకింగ్ సిస్టం అభివృద్ధి చేసేం దుకు సిద్ధమైంది. దీనికి సంబంధించిన గుర్తింపు, ర్యాంకింగ్, రేటింగ్స్ కోసం విధివిధానాలపై ప్రజాభిప్రాయాన్ని సైతం ఎన్ఎంసీ కోరుతోంది. ఎన్ఎంసీ, కర్రికులం అమలు, క్లినికల్ ఎక్స్‌పోజర్, క్లినికల్ ఫెసిలిటీస్, ఇంటర్న్‌షిప్, సౌకర్యాలు, మానవవనరులు, నీట్ యూజీ, పీజీ ఎంట్రన్స్‌లో విద్యార్థుల ర్యాంకింగ్స్, తదితర అంశాలను థర్డ్ పార్టీ బృందం సర్వే చేసి నిర్ధారించుకుంటుంది. సామర్థ్య ఆధారిత పాఠ్యాంశాల అమలును పరిశీలించి కళాశాలల్లో థియరీ, ప్రాక్టికల్ అనుభవాలను ఎలా సమన్వయం చేస్తున్నారో కూడా అంచనా వేస్తారు.ప్రీ క్లినికల్, పారా క్లినికల్, క్లినికల్ సబ్జెక్టుల మధ్య సమన్వయం ఎలా ఉందో కూడా ఈ థర్డ్ పార్టీ సర్వేలో తేలుతుంది. కళాశాలల్లో పనిచేస్తున్న ఫ్యాకల్టీ రివై జ్డ్ బేసిక్ వర్క్‌షాప్ (ఆర్‌బీసీడబ్ల్యూ)లాంటి కార్యక్రమాల్లో పాల్గొన్నారో లేదో కూడా ఈ బృందం పరిశీలిస్తుంది. జాతీయ, అంతర్జాతీయ సంస్థలతో ఎన్ని ఒప్పందాలు చేసుకు న్నారనే అంశాలకు వెయిటేజీ ఉంటుంది.ఓపీ హాజరు, మైనర్ సర్జరీలు, ల్యాబ్ టెస్టులు, రోజువారీ రోగుల రాక, ఎమర్జెన్సీ వైద్యసేవలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సేవలు, టీచింగ్ హాస్పిటల్స్‌లో అత్యాధునిక పరికరాలు, తగినంత టీచింగ్ ఫ్యాకల్టీ, సిబ్బంది సేవలు ఉన్నాయో లేవో కూడా పరిగణలోకి తీసుకుంటారు. ఈ ముసాయిదాపై సలహాలు, సూచనలు, అభిప్రాయా లను 21రోజుల్లోగా ఆన్‌లైన్ ద్వారా పంపించాలని ఎన్ఎంసీ కోరుతోంది.మెడికల్ అసె స్‌మెంట్ బోర్డు (ఎంఏఆర్‌బీ), క్వాలిటీ కౌన్సి ల్ ఆఫ్ ఇండియా (క్యూసీఐ) మధ్య ఇప్పటికే థర్డ్ పార్టీ రేటింగ్స్ వ్యవస్థ కోసం ఓ ఒప్పందం కుదిరింది. దీని ప్రకారం ప్రభుత్వ, ప్రైవేటు మెడికల్ కాలేజీల్లో 11 విభిన్న ప్ర మాణాలు, 92 నిబంధనలపై సర్వే నిర్వహించనున్నారు.వైద్య విద్య ప్రమా ణాలు మరింతగా పెంచాలని ఎన్ఎంసీ కో రుకుంటోంది. సరైన రేటింగ్స్ ఉండే కాలేజీలను విద్యార్థులు ఎంచుకునేందుకు అవకా శం లభిస్తుందని వైద్యులు పేర్కొంటున్నారు.




# సరస్వతి పుష్కరాలకు స్పెషల్ బస్సులు

**హైదరాబాద్ :** సరస్వతి పుష్కరాలకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం హైదరాబాద్ నుంచి కాళేశ్వరానికి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలని ఞఉూఖీఅ యాజమాన్యం నిర్ణయించింది. ఏఊ, ఓఉఊ, ఉప్పల్, కూకట్ పల్లి, జీడిమెట్ల, మేడ్చల్ సహా నగరంలో పలు ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయి. 40 మంది కలిసి పుష్కరాలకు వెళ్లాలని అనుకుంటే వారికోం ప్రత్యేక బస్సులు పంపేలా ఏర్పాట్లు చేశామన్నారు. ప్రత్యేక బస్సుల్లో ముందస్తు రిజర్వేషన్ కోసం వెబ్ సైట్ ని సంప్రదించండి. పన్నెండేళ్లకోసారి జరిగే పవిత్రమైన పుష్కరాల సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్టం కలగకుండా సురక్షితంగా వారంతా పుష్కర స్నానం ఆచరించేలా టీజీఎస్ఆర్టీసీ అన్ని ఏర్పాట్లను పూర్తిచేసింది. గ్రేటర్ హైదరాబాద్ జోన్ టీజీఎస్ ఆర్టీసీ యాజమాన్యం ఈ నెల 14 బుధవారం నుంచి 24వరకు ప్రత్యేక బస్సులను నడపనుందిభక్తుల రద్దీకి అనుగుణంగా ఈ బస్సులు ప్రధాన పుష్కర ఘాట్లకు అందుబాటులో ఉండేలా ప్రణాళిక రూపొందించారుగ్రేటర్ హైదరాబాద్ జోన్ పరిధిలోని వివిధ ప్రాంతాలైన జేబీఎస్, ఎంజీబీఎస్, ఉప్పల్, కూకట్ పల్లి, జీడిమెట్ల, మేడ్చల్ నుంచి మెట్రో డీలక్స్ బస్సులు నడుపనున్నారు. వివిధ ప్రాంతాల్లో ప్రత్యేకంగా.. ఒకే కాలనీలో 40 మంది ప్రయాణికులు ఉంటే ఆ కాలనీకే బస్సు పంపించే ఏర్పాట్లు చేశారు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ అధికారులు. ఇలాంటి ప్రత్యేక బస్సుల కోసం 9676671533, 9959226154, 9959226160 నంబర్లు సంప్రదించండి.తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల నుంచి 790 ప్రత్యేక ఖీఅ బస్సులు ఈ పుష్కరాలను వెళ్లనున్నాయి పుష్కరాల కోసం పోలీసుల పటిష్ట భద్రత ఏర్పాట్లు చేసారు..మొత్తం 3 షిఫ్టుల్లో సుమారు 3500 మంది పోలీసుల విధులు నిర్వహిస్తారుపుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేయాలని తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారీ చేసింది.జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో మే 15 నుంచి మే 26 వరకు సరస్వతి పుష్కరాలు జరుగనున్నాయి. మే 15 ఉదయం 5 గంటల 44 నిముషాలకు సరస్వతీ పుష్కరాలను శ్రీ గురుమదనానంద సరస్వతి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి ఘనంగా ప్రారంభిస్తారు. ఇదే రోజు సాయంత్రం ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా కాళేశ్వరం చేరుకుంటారు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. పుష్కరస్నానం ఆచరించిన తర్వాత కాళేశ్వరం ఆలయాన్ని దర్శించుకుంటారు. ఈ సందర్భంగా సరస్వతీ మాత విగ్రహావిష్కరణ, గోదావరి హారతి కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు.

## మూడేళ్లలోనే కాళేశ్వరం కూలింది.

-మొదటిపేజీ తరువాయి

నిలబడ్డాయి. రూ.లక్ష కోట్లు ఖర్చు పెట్టిన కాళేశ్వరం మాత్రం మూడేళ్లలోనే కూలింది. కట్టిన మూడేళ్లలోనే కూలిన ప్రాజెక్టు ప్రపంచంలో మరెక్కడా లేదు. రూ.లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరంతో అదనంగా వెయ్యి ఎకరాలకు కూడా నీరు అందలేదు. కనీసం మట్టి పరీక్షలు కూడా చేయకుండా ప్రాజెక్టు నిర్మించిన ఘనత మాజీ సీఎం కేసీఆర్‌ది" అని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. ఎస్ఎల్‌బీసీ, సీతారామ, దేవాదుల, నెట్టెంపాడు, సమ్మక్క సారక్క ప్రాజెక్టులను మొదటి ప్రాధాన్యతగా తీసుకుని పూర్తి చేస్తామన్నారు. గ్రూప్-1 నియామకాలు అడ్డుకోవడం వెనుక ఉన్న రాజకీయ నాయకులు ఎవరో ప్రజలకు తెలుసన్నారు. త్వరలోనే గ్రూప్స్ నియామకాలు పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్త రేషన్ కార్డులు వచ్చేశాయోచ్..

-మొదటిపేజీ తరువాయి

అందరికీ.. మెస్సెజ్‌లు కూడా పంపించింది.. రాష్ట్రంలోని అనేక జిల్లాల్లో ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులను మంజూరు చేసిందని.. ఈ కార్డుల ద్వారా లబ్ధిదారులు చౌక ధరల దుకాణాల (రేషన్ షాపు) నుంచి మే కోటా బియ్యం పొందవచ్చని అధికారులు తెలిపారు. అంతేకాకుండా.. కొత్త రేషన్ కార్డు లబ్ధిదారులకు రేషన్ కార్డు నెంబర్ తో సహా మెస్సెజ్ లు వచ్చాయని.. వారు స్టేటస్ ను చూసుకోవచ్చని అధికారులు తెలిపారు. అలాగే.. దరఖాస్తు చేసుకున్న వారు మీ సేవాలో ఇచ్చిన రిఫరెన్స్ నంబర్ ఆధారంగా స్టేటస్ ను చెక్ చేసుకోవచ్చు.. అయితే.. లబ్ధిదారులు రేషన్ కార్డు నెంబర్ ప్రకారంతో అధికారిక వెబ్‌సైట్‌లో తమ కార్డును నేరుగా డౌన్ లోడ్ చేసుకోవచ్చు.. దీనిలో కార్డులోని కుటుంబసభ్యుల పూర్తి వివరాలు కనిపిస్తాయి.. అధికారిక వెబ్‌సైట్ ఓపెన్ అయిన తర్వాత.. రిఫరెన్స్ నెంబర్ లేదా కొత్త లేదా పాత రేషన్ కార్డు నెంబర్ ను ఎంటర్ చేయాలి.. ఆ తర్వాత మీ జిల్లా పేరును సెలెక్ట్ చేసుకోవాలి.. ఆ తర్వాత సెర్చ్ చేస్తే పూర్తి వివరాలు తెలుస్తాయి.. ఇదిలాఉంటే.. రేషన్ కార్డు స్థితి తెలియకపోతే.. దరఖాస్తు చేసుకున్న వారు స్థానిక మండల ఆఫీసుల్లో తమ దరఖాస్తు స్థితిని తెలుసుకోవచ్చు.

అంతేకాకుండా ఏళ్లుగా రేషన్ కార్డులో మార్పులు, చేర్పుల కోసం ఎదురు చూస్తున్న వారికి కూడా కీలక అప్డేట్ ఇచ్చింది.. చేర్పులు, మార్పుల కోసం దరఖాస్తు చేసుకున్న వారి ప్రకారం.. పేర్లను కూడా యాడ్ చేసినట్లు అధికారులు తెలిపారు. దీనికోసం కూడా పైన ఇచ్చిన లింకును క్లిక్ చేయండి.. దీనిలో పాత రేషన్ కార్డు నంబర్‌ను నమోదు చేయడం ద్వారా, కార్డులోని సభ్యుల జాబితాను చూడవచ్చు.. డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.. కాగా.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మీ సేవా కేంద్రాలు, ప్రజా పాలన, గ్రామ సభలు, కుల గణన సర్వేల ద్వారా వచ్చిన దరఖాస్తుల ఆధారంగా కొత్త రేషన్ కార్డులను మంజూరు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. కాగా.. ఎక్కడ రేషన్ కార్డు ఉన్నా, ఏ రేషన్ షాపుకు వెళ్లినా లబ్ధిదారులకు రేషన్ సరకులు అందుతాయి.

## పోలీసుల తప్పులు.. శాఖకు తలనొప్పులు

-మొదటిపేజీ తరువాయి

తెచ్చుకున్నట్లు తెలుస్తోంది. రాగానే అంతకు అంత వసూలు చేయాలన్న తొందర్లో అనిశాకు దొరికాడు. పోస్టింగ్ కోసం పెట్టిన ఖర్చుతోపాటు తర్వాతి పోస్టింగ్ కోసం అయ్యే ఖర్చు కూడా అవకాశం ఉన్నప్పుడే సంపాదించుకోవాలని అక్రమాలకు తెగపడుతున్నారు.

### ఎన్నెన్ని ఉదంతాలో...

మీర్‌దొడ్డి పోలీస్‌స్టేషన్లో పనిచేసే సంతోష్‌కుమార్ అనే హెూంగార్డు రోడ్డు ప్రమాదానికి సంబంధించిన వాహనాన్ని వదిలేసేందుకు రూ.10వేలు లంచం తీసుకుంటూ దొరికాడు. కోరుట్ల పోలీస్‌స్టేషన్లో పనిచేసే ఎస్సై శంకర్ నిందితునికి నోటీసు ఇవ్వడంతో సరిపెట్టేందుకు రూ.5వేలు లంచం అడిగి పట్టుబడ్డాడు. పట్టుకున్న మొరం లారీని వదిలేసేందుకు భద్రాచలం సీఐ రమేష్, కానిస్టేబుల్ రామారావు రూ.20వేలు లంచం తీసుకుంటూ దొరికారు. కేసు దర్యాప్తు పూర్తయిన తర్వాత న్యాయస్థానంలో దాఖలు చేసే అభియోగపత్రంలో అభియోగాల తీవ్రత తగ్గించేందుకు రూ.40వేలు లంచం తీసుకుంటూ మక్తల్ సీఐ చంద్రశేఖర్, కానిస్టేబుళ్లు శివ, నర్సింహులు అనిశాకు పట్టుబడ్డారు. స్కానింగ్ కేంద్రంపై నమోదయిన కేసులో అరెస్టు చేయకుండా, నోటీసుతో సరిపెట్టేందుకు రూ.25 లక్షలు డిమాండు చేశారని, దాన్ని రూ.16 లక్షలకు బేరమాడారని తాజాగా సూర్యాపేట డీఎస్పీ చంద్రశేఖర్, సీఐ వీర రాఘవులపై ఏసీబీ కేసు నమోదు చేసింది.

## తారకరాముడికే గులాబీ పగ్గాలు

-మొదటిపేజీ తరువాయి

మంత్రిగారి పని చేశారు. ఒకరకంగా షాడో ముఖ్యమంత్రిగా ఉన్నారని ప్రచారం కూడా జరిగింది. అయితే అప్పట్లో అనేక సందర్భాల్లో పార్టీలో విభేదాలు చోటుచేసుకున్నాయని.. హరీష్ రావు వేరు కుంపటి పెడుతున్నారని ఆరోపణలు వినిపించాయి. అయితే దానిని హరీష్ రావు నిర్ద్వంద్వంగా కొట్టి పారేశారు. అయితే ఇప్పుడు మరోసారి హరీష్ రావు విలేకరులకు ముందుకు వచ్చి క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేశారు.." కెసిఆర్ పార్టీ విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకున్నా ఇబ్బంది లేదు. కేటీఆర్ ను అధ్యక్షుడిని చేస్తే నాకు వచ్చిన నష్టం లేదు. కెసిఆర్ మాటే నాకు శిరోధార్యం. పార్టీలో ఆయన ఎలాంటి పని చేయమన్నా నేను చేస్తాను. పార్టీలో విభేదాలు ఉన్నాయనేది అబద్ధం. ఇలాంటి ప్రచారం ఎప్పటినుంచో సాగుతోంది. ఇలాంటి ప్రచారాలను చూసుకుంటూనే అధికారంలోకి వచ్చాం. ఏకంగా రెండు పర్యాయాలు తెలంగాణ రాష్ట్రాన్ని పరిపాలించాం. ఇలాంటి వాటిని వినడం మాకు కొత్త కాదు. పార్టీ మొత్తానికి కెసిఆర్ బాస్. ఆయన ఎలాంటి నిర్ణయం తీసుకున్నా పని చేయడానికి నేను సిద్ధమని" హరీష్ రావు స్పష్టం చేశారు. మొత్తంగా ఆయన పార్టీలో విభేదాలు లేవని స్పష్టత ఇచ్చే ప్రయత్నం చేశారు. అయినప్పటికీ జరగాల్సిన ప్రచారం జరుగుతూనే ఉంది.

## ఆత్మనిర్బర్ నిధి రుణాలకు బ్రేక్...

**మెదక్ :** :పట్టణ ప్రాంతాలలో చిరు, వీధి వ్యాపారులకు అం దించే ప్రధానమంత్రి స్వనిధి (ఆత్మనిర్భర్ నిధి) రుణాల ప్రక్రియలో ప్రధాన భూమిక పోషించే సైట్ మూడు నెలలుగా పని చేయ డం లేదు. దీంతో స్వనిధి రుణాలు అందడంలేదు. తొలి, మలి దశ రుణాల కోసం ఎదురు చూస్తున్న వీధివ్యాపారులు కొంత నిరాశకు గురవుతున్నారు. మున్సిపాలిటీల్లో చిరు వ్యాపారాలు చేస్తూ జీవనం సాగించే వీధివ్యాపారులకు ఆర్థికంగా చేయూత అందించేందుకు కేంద్ర ప్రభుత్వం స్వల్పకాలిక రుణాలను మంజూరు చేస్తుంది. 2020లో కరోనా లాక్ డౌన్ నుంచి ఆత్మనిర్బర్ నిధి పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకం కింద గుర్తించిన వీధి వ్యాపారులకు మొదటి విడతలో లబ్దిదారుడికి రూ.10 వేల రుణం అందజేశారు. ఈ మొత్తాన్ని బ్యాంకు ల ద్వారా నేరుగా లబ్దిదారుల ఖాతాలో జమ చేశారు. చిన్న వ్యాపారులకు ప్రభుత్వం అందజేసే ఈ మొత్తం వారి జీవనోపాధికి ఎంతగానో ఉపయోగపడేది. ఐదేళ్ల కిందట ప్రతి వీధి వ్యాపారికి రూ.10 వేలు ఖాతాలో జమ చేయగా ఈ మొత్తాన్ని ఏడాదిలోపు వడ్డీతో సహా బ్యాంకులకు చెల్లించిన వారికి మళ్లీ రుణం తీసుకోవడానికి వీలు కలిగేది. రెండో విడతలో రూ.20 వేలు అందించగా మూడో విడతలో దానిని రూ. 50 వేలకు పెంచారు. రుణం మొత్తం పెరుగుతూ ఉండ టం, వ్యాపారాభివృద్ధికి తోడుగా నిలవడంతో లబ్దిదారులు రుణం తీసుకోవడానికి మళ్లీమళ్లీ ఆసక్తి చూపుతున్నారు. బ్యాంకర్లు సైతం ఈ రుణాలు సక్రమంగా చెల్లించినవారికి అందించేందుకు ముందుకొచ్చారు. అయితే గత మూడు నెలలుగా రుణాలు అందించడంలేదు. దీంతో వారు కొంత ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆత్మనిర్భర్ నిధి పథకం కింద రుణాలు మంజూరు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం లక్ష్యాన్ని విధించి మరీ రుణాలు అందిస్తుండగా ఇటీవల కొత్త పథకం అమలు చేసేందుకు వీలుగా సాంకేతికపరంగా ఆప్షన్ ఇవ్వక పోవడంతో పాతవారితో పాటు కొత్త వారికి కూడా రుణాలు అందించేందుకు తాత్కాలికంగా బ్రేక్ పడినట్లు తెలుస్తోంది.కొత్త పథకం అమలు చేసేంత వరకు పీఎం స్వనిధి పథకం నిలిచిపోయినట్లుగానే భావిస్తున్నారు. అయితే వీధి వ్యాపారులకు రూ. 50 వేల వరకు ఇస్తున్న రుణాన్ని చెల్లించిన వారికి దానిని రూ.లక్షకు పెంచాలని పలువురు కోరుతున్నారు. దీంతో ఆర్థిక అవస రాలు తీరడంతో పాటు ఉపాధి పెరిగి జీవన ప్రమాణాలు మరింత పెరగనున్నాయని పలువురు భావిస్తున్నారు. మెదక్ జిల్లాలోని మెదక్, నర్సాపూర్, రామాయంపేట, తూప్రాన్ మున్సిపాలిటీల పరిధిలో మొత్తం సుమారుగా

# కుటుంబ కలహాలతో పోలీస్ స్టేషన్ కు వచ్చి.. స్టేషన్ ఆవరణలో కుప్పకూలిన ఓ వ్యక్తి

**రాజేంద్రనగర్,మే14(సూర్యరేఖ)** కుటుంబ కలహాలతో పోలీస్ స్టేషన్ కు వచ్చిన ఓ వ్యక్తి పోలీస్ స్టేషన్ బయట కుప్పకూలిపోయాడు. అతన్ని ఆసుపత్రికి తీసుకువెళ్లగా ఆయన అప్పటికే మృతి చెందాడని డాక్టర్లు ధృవీకరించారు.ఈ సంఘటన మంగళవారం రాత్రి జరిగింది. వివరాలు ఈ విదంగా ఉన్నాయి..మైసూర్ కు చెందిన మహ్మద్ ఇర్ఫాన్ (35) ఆటో డ్రైవర్గా పనిచేస్తాడు. అతనికి పెళ్లి అయి విడాకులు కావడంతో 10 సంవత్సరాల క్రితం దర్గా ఖలీజ్ఖాన్ ప్రాంతానికి చెందిన నిషాద్ బేగంను రెండవ వివాహం చేసుకున్నాడు.వారికి ముగ్గురు సంతానం ఉన్నారు.ఈ మద్య కాలంలో ఇర్ఫాన్ పెళ్లయి,భర్త ఉండి ముగ్గురు పిల్లలు ఉన్న మరో మహిళతో సంబందాలు పెట్టుకున్నాడు.ఆ విషయంలో వారి కుటుంబంలో గొడవలు జరుగుతున్నాయి.మంగళవారం నిషాద్ బేగం కుటుంబ సభ్యులు పెద్దల సమక్షంలో ఇర్ఫాన్ పెళ్లయి ముగ్గురు పిల్లలు ఉన్నప్పటికీ మరో మహిళతో అక్రమ సంబందం పెట్టుకున్నాడని మాట్లాడటానికి కూర్చున్నారు.అ సమస్య ఎంతకు తెగకపోవడంతో రాత్రి 9 గంటల సమయంలో ఇరు కుటుంబాల సభ్యులు పోలీస్ స్టేషన్లో మాట్లాడుదామని రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ కు వచ్చారు.రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ రాజ్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ మల్లేశ్,లు భార్యభర్తల గొడవ కదా మాట్లాడి మంచిగా ఉండాలని చెప్పి పంపించివేశారు. పోలీస్ స్టేషన్ బయటకు వచ్చిన తర్వాత ఇర్ఫాన్ వాంతులు చేసుకున్నాడు.కళ్లు తిరుగుతున్నాయని చెప్పి క్రింద కూర్చుండి పోయాడు.కుటుంబ సభ్యులు అతన్ని సమీపంలోని ఆసుపత్రికి తీసుకు వెళ్లగా వారు ఉస్మానియా ఆసుపత్రికి తీసుకువెళ్లా లని సూచించారు. ఉస్మానియా ఆసుపత్రికి వెళ్లగా అప్పటికే ఇర్ఫాన్ మరణించాడని డాక్టర్లు ధృవీకరించారు.నిషాద్ బేగం ఇచ్చిన ఫిర్యాదు మేరకు రాజేంద్రనగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



**పోలీసులు కొట్టడం వల్లే మా అన్న మృతి చెందాడు..**

ఇర్ఫాన్ సోదరుడు మహ్మద్ సాదిక్ మంగళవారం మద్యాహ్నం నుంచి మా అన్న,వదినలు గొడవ పడుతున్నారు.స్థానికంగా మాట్లాడినా ఫలితం లేకుండ పోవడంతో రాత్రి 9 గంటలకు పోలీస్ స్టేషన్ కు వెళ్లాము.స్టేషన్ లో మా అన్నను పోలీసులు కొట్టారు.మాకు బయటకు మా అన్న రోదించిన అరువులు వినిపించాయి.ఆ తర్వాత మా అన్న పోలీస్ స్టేషన్ బయటకు రాగానే వాంతులు చేసుకున్నాడు.చాతిలో నొప్పి వస్తుందని చెప్పాడు. ఆసుపత్రికి తీసుకువెళ్లగా మరణించాడని తెలిపాడు. మా అన్న మరణానికి పోలీసులే కారణమని తెలిపారు.

**గుండెపోటు కారణంగా మహ్మద్ ఇర్ఫాన్ మృతి..పోస్టుమార్టం ప్రాధమిక నివేధికలో తేలింది**

**ఇన్స్పెక్టర్ క్యాస్ట్రో**

భార్యభర్తలు గొడవ పడి ఇరు కుటుంబాల వారు పోలీస్ స్టేషన్ కు వచ్చారు.పోలీస్ స్టేషన్ లో వారికి సర్ది చెప్పి పంపించారు.అతనికి గుండె నొప్పి వల్లే మరణించినట్లు పోస్టుమారం ప్రాధమిక నివేధికలో తేలింది.ప్రస్తుత పరిస్థిత్తులలో దొంగతనం కేసులలోనే ఎవరికి కొట్టడం లేదు.వారంతల వారే పోలీస్ స్టేషన్ కు రాగా మాట్లాడి పంపించడం జరిగింది.ఇర్ఫాన్ తమ తమ్ముడు చేసిన ఆరోపణలు సరికాదు.

# ముక్తిదాయకం.. పుష్కర స్నానం

మేషే గంగా వృషే రేవా మిథునేతు సరస్వతీ కర్కటే యమునా ప్రోక్తా సింహే గోదావరీ స్మృతా కన్యాయాం కృష్ణవేణీచ కావేరీ ధటకే స్మృతా వృశ్చికే తామ్రపర్ణీచ చాపే పుష్కర వాహినీ మకరే తుంగభద్రాచ కుంభే సింధునదీ స్మృతా మీనే ప్రణీతా నదీచ గురోస్సంక్రమణే స్మృతా పుష్కరాఖ్యౌ మునీనాంహి బుద్ధై స్మృతా..” దేవగురువగు బృహస్పతి మేష రాశిలో ఉన్నప్పుడు గంగానదికి, వృషభరాశిలో ఉన్నప్పుడు నర్మదా నదికి, మిధున రాశిలో ఉన్నప్పుడు సరస్వతీ నదికి, కర్కాటక రాశిలో ఉన్నప్పుడు యమునా నదికి, సింహరాశిలో ఉన్నప్పుడు గోదావరి నదికి, కన్యారాశిలో ఉన్నప్పుడు కృష్ణా నదికి, తులారాశిలో ఉన్నప్పుడు కావేరి నదికి, వృశ్చిక రాశిలో ఉన్నప్పుడు తామ్రపర్ణి నదికి, ధనూరాశిలో ఉన్నప్పుడు బ్రహ్మపుత్రకు, మకర రాశిలో ఉన్నప్పుడు తుంగభద్రా నదికి, కుంభ రాశిలో ఉన్నప్పుడు సింధు నదికి, మీన రాశిలో ఉన్నప్పుడు ప్రణీతా నదికి, పుష్కరాలు చెప్పబడ్డాయి. పుష్కరం అనగా జల స్వరూపం జలాది దేవతగా సమస్త తీర్థములకు నెలవై ఉండి తీర్థరాజు అను పేరుతో లోక కళ్యాణ కారకు డైనట్లు శాస్త్రములు తెలుపు తున్నాయి. పూర్వము తుందిలుడనే బ్రహ్మణోత్తముడు మహేశ్వరుని గూర్చి తపస్సు చేసి తన అష్ట–మూర్తులతో ఒకటైన జల స్వరూపముతో పుష్కరుడు అను నామముతో పరమ శివుని ఐక్యమై ఉండుటకు వరము పొంది, పరమే శ్వరుని సాయుజ్యము పొంది ఉండగా బ్రహ్మదేవుడు సృష్టిని శక్తివంతము చేయుటకై శివుని వరముతో ఆ పుష్కరుని స్వీకరించి, తన కమండలము నందు ఉంచుకొని సృష్టి కార్యం నిర్వహిస్తుండగా, బృహస్పతి బ్రహ్మను వేడుకొని ఆ పుష్కరుని తన వెంట ఉండుటకై వరమును కోరెను. గ్రహాధి పత్యమును, ముక్కోటి దేవతలకు గురువుగాను ఆపుష్కరుని సన్నిదిని శక్తి వంతుడై యుండునట్లు కొరుకొనగా పుష్కరుడు బ్రహ్మను వీడి రాకకు సమ్మతించక పోగా బ్రహ్మదేవుడు, ఆ పుష్కరుని కోరికపై ముక్కోటి దేవతలతో మూడున్నర కోట్ల తీర్థములతో, మహర్షులతో, ఆ పుష్కరుని వెంట ఉండి, బృహస్పతి, ఆయా రాసులలో (మేషాది రాసులలో) చరించు చున్నప్పుడు ఆయా నదులకు (మేషేచ – గంగా) అను సూత్రాను సారం పుష్కరాలు నిర్వహిస్తారు. ప్రతి నదికి ప్రతి పన్నెండు సంవత్సరాలకు ఒకసారి పన్నెండు రోజులపాటు పుష్కరా లను ఎంతో వైభవంగా నిర్వహించే కార్యక్రమాలలో భాగంగా 2025 మే 15 నుంచి మే 26 వరకు సరస్వతీ నది పుష్కరాలు నిర్వహిస్తారు. సరస్వతీ నది హిందూ పురాణాలలో ఒక ముఖ్యమైన నది. ఋగ్వేదంలో ఈ నదిని ఎంతో పవిత్రంగా కీర్తించారు. తూర్పున యమునా నది, పశ్చిమాన శతద్రూ నది దీనికి సరిహద్దులుగా ఉండేవి. అయితే, మహాభారత కాలానికి ఈ నది ఎండిపోయినట్లు చెబుతారు. ప్రస్తుతం సరస్వతి పేరుతో ఒక చిన్న నది ఘగ్గర్ నదికి ఉపనదిగా ప్రవహిస్తోంది. చాలా మంది పండితులు ప్రాచీన సరస్వతీ నది ఇదే అయి ఉండవచ్చని భావిస్తున్నారు. సరస్వతీ దేవి తొలుత నదీ దేవతగా ఆరాధింపబడి, తరువాత విద్యా, జ్ఞాన, సంగీత, కళల అధిదేవతగా గుర్తింపు పొందింది. హిందువులు సరస్వతీ నదిని అంతర్వాహినిగా భావిస్తారు. గంగా, యమునా నదుల సంగమమైన త్రివేణి సంగమంలో సరస్వతి కూడా కలిసి ఉంటుందని విశ్వసిస్తారు. సరస్వతీ పుష్కరాల సమయంలో భక్తులు అనేక పవిత్ర కార్యకలాపాలలో పాల్గొంటారు. ధ్యానం చేయడం, సాంప్రదాయ ఆచారాలను పాటించడం, ప్రార్థనలు చేయడం, పవిత్ర స్నానాలు ఆచరించడం వంటివి



ముఖ్యమైనవి. ఈ సమయంలో నదిలో స్నానం చేయడం వల్ల మానసిక ప్రశాంతత లభిస్తుందని, పాపాలు తొలగిపోతాయని భక్తులు నమ్ముతారు. 2025లో జరగబోయే సరస్వతీ పుష్కరాలు బద్రీనాథ్ సమీపంలోని మానా గ్రామంలో ముఖ్యంగా జరగనున్నాయి. ఇక్కడ ఈ నది అలకనంద నదిలో కలుస్తుంది. అలాగే ప్రయాగరాజ్ లో కూడా త్రివేణీ సంగమంలో పుష్కరాలు నిర్వహిస్తారు. అయితే, తెలంగాణ రాష్ట్రంలో కూడా సరస్వతీ పుష్కరాలను నిర్వహించడానికి నిర్ణయం తీసుకున్నారు. కరీంనగర్ జిల్లాలోని కాళేశ్వరంలో ఈ పుష్కరాలు జరగనున్నాయి. కాళేశ్వర క్షేత్రానికి ఎంతో విశిష్టత ఉంది. ఇక్కడ గోదావరి, ప్రాణహిత నదులు సంగమిస్తాయి. ఈ సంగమ స్థానంలోనే అంతర్వాహినిగా సరస్వతీ నది కూడా కలుస్తుందని నమ్ముతారు. అందుకే కాళేశ్వరాన్ని దక్షిణ కాశిగా పిలుస్తారు. ఇక్కడ శివలింగంతో పాటు యమలింగం కూడా ఉండటం విశేషం. పూర్వం యముడు మనుషుల పాపాలను తొలగించి వారికి ముక్తిని ప్రసాదించమని శివుడిని ప్రార్థించగా, శివుడు ఆ కోరికను మన్నించాడు. అందువల్ల ఇక్కడ ఒకే ప్రాణమట్టంపై రెండు లింగాలు కొలువై ఉన్నాయి. కాళేశ్వరంలో సరస్వతీ నది గుప్త కామినిగా ప్రవహిస్తుందని చెబుతారు. ఆలయంలో శివలింగంపై పోసిన నీరు, ఆ లింగంలోని నాసికా రంధ్రాల ద్వారా భూమార్గంలో ప్రవహించి గోదావరి, ప్రాణహిత నదులతో కలుస్తుంది. అందుకే ఇక్కడ సరస్వతీ పుష్కరాలకు ఎంతో ప్రాధాన్యత ఉంది. కాళేశ్వరం పెద్దల పిండ ప్రదానానికి కూడా ముఖ్యమైన క్షేత్రం. కాశీకి వెళ్లలేని వారు ఇక్కడ గోదావరి, ప్రాణహిత, సరస్వతి నదుల త్రివేణి సంగమంలో వైదిక కార్యక్రమాలు నిర్వహించుకుంటారు. ఇది కాశీలో జరిపినంత పుణ్యప్రదమని విశ్వసిస్తారు. అలాగే, కాళేశ్వరంలో దక్షిణ భారతదేశం లోనే అరుదైన సరస్వతీ దేవి ఆలయాలలో ఒకటి ఉంది. మరొక అరుదైన సూర్య దేవాలయం కూడా ఇక్కడే కొలువై ఉండటం విశేషం. పచ్చని ప్రకృతి మధ్య నెలకొని ఉన్న ఈ క్షేత్రం భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని కలిగిస్తుంది. మొత్తం మీద, సరస్వతీ నదీ పుష్కరాలు ఒక పవిత్రమైన సందర్భం. ఇది నదీమాతకు కృతజ్ఞతలు తెలుపుకునే సమయం, ఆధ్యాత్మిక చింతనకు, పవిత్ర స్నానాలకు ప్రాధాన్యతనిచ్చే సమయం. కాళేశ్వరం వంటి క్షేత్రాలలో ఈ పుష్కరాలను నిర్వహించడం ఆ ప్రాంతానికి మరింత పవిత్రతను చేకూరుస్తుంది. భక్తులు ఈ సమయంలో పాల్గొని పుణ్యం పొందాలని ఆశిస్తారు. సరస్వతీ నది కేవలం ఒక నీటి ప్రవాహం కాదు, అది జ్ఞానానికి, వివేకానికి, పవిత్రతకు చిహ్నం. ఈ పుష్కరాల సమయంలో ఆ నదిలో స్నానం చేయడం ద్వారా భక్తులు తమ అంతరంగిక శు ద్ధిని పొందుతారని విశ్వసిస్తారు. ఈ పవిత్రమైన కార్యక్రమంలో పాల్గొనడానికి భక్తులు దేశంలోని వివిధ ప్రాంతాల నుండి తరలివస్తారు. సరస్వతీ నదీ పుష్కరాలు ముక్తిని ప్రసాదించే ఒక గొప్ప అవకాశం.

..........................

## సంపాదకీయం

# ఫ్రీ ట్రేడ్ భారత్‌కు నష్టదాయకం

అమెరికా ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ కోరుతున్నది, మోడీ ప్రభుత్వం అందుకు సిద్ధపడింది. అమెరికా ఉపాధ్యక్షుడు జె.డి వాన్స్ ఇప్పటికే చర్చలు జరిపి వెళ్లారు. అమెరికా వాణిజ్య కార్యదర్శి హొవార్డ్ ద్వైపాక్షిక ఒప్పందంలో వ్యవసాయాన్ని మినహాయించేందుకు వీలు లేదని స్పష్టం చేశారు. ఫ్రీ ట్రేడ్ ఒప్పందం జరిగితే, అమెరికా వ్యవసాయ ఉత్పత్తులన్నీ సుంకాలు లేకుండా దిగుమతి చేసుకోవలసి ఉంటుంది. పాలు, పాల పొడి, సోయా బీన్స్, కాఫీ, మొక్కజొన్న, గోధుమలు, బియ్యం, పప్పులు, నూనె గింజలు, పత్తి, ఎథనాల్ దిగుమతులలో ఉంటాయి. జన్యు మార్పిడి విత్తనాలు, పండ్లు, కూరగాయలు, ప్రాసెసింగ్ చేసిన ఆహార పదార్థాలు దిగుమతులు అవుతాయి. ఎరువులు, డీజిల్‌పై ఇస్తున్న సబ్సిడీలు తగ్గించాలని కూడా అమెరికా కోరుతున్నది. అమెరికాలో బ్లూ బాక్స్, అంబర్ బాక్స్, గ్రీన్ బాక్సుల పేరుతో రైతులకు వ్యవసాయ పెట్టుబడులలో 50 శాతం వరకు సబ్సిడీలు ఇస్తారు. మన ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీలు అన్నీ కలిపి 3 శాతం మించి లేవు. అందువల్ల మన పంటల ఉత్పత్తి ఖర్చులు ఎక్కువ. ఎరువులు, డీజిల్‌పై సబ్సిడీలు తగ్గిస్తే మన పంటల ఉత్పత్తి ఖర్చులు మరింత పెరుగుతాయి. 50 శాతం సబ్సిడీలు పొందుతున్న అమెరికా రైతులతో హీనమైన సబ్సిడీలు పొందుతూ పంటలు పండిస్తున్న మన రైతులు పోటీ పడాల్సి వస్తుంది. అది సాధ్యం అయ్యేది కాదు, ఈ పోటీలో మన పంటలు ధరలు పడిపోయి మన రైతులు దివాళా తీయడం తప్ప వేరే మార్గం ఉండదు. విదేశీ, స్వదేశీ కంపెనీలు, ఎగుమతి, దిగుమతి వ్యాపారులు కుమ్మక్కై ధరలు తెగ కోసి లాభాలు గడించడానికి ఉపయోగపడుతుంది. మన ప్రజా పంపిణీ వ్యవస్థను ఎత్తివేయాలన్నది అమెరికా విధిస్తున్న మరొక షరతు. ప్రజా పంపిణీ వ్యవస్థ అవసరాల నిమిత్తం ప్రభుత్వం కొనుగోలు చేసి నిల్వ ఉంచుతుంది. ప్రభుత్వ ఏజెన్సీల ద్వారా కొనుగోలు ఉండడానికి, కొంతవరకు వ్యాపారులు మార్కెట్ రేట్లు తెగ్గోయడానికి వీలు లేకుండా ఉంది. ప్రభుత్వ సంస్థలు కొనుగోలు బాధ్యత నుండి తప్పుకుంటే వ్యాపారుల ఇష్టారాజ్యం అవుతుంది. కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది బడ్జెట్‌లో ధరల స్థిరీకరణ నిధి రద్దు చేసింది. ప్రభుత్వ సంస్థలు కొనుగోళ్ళు చేయడం లేదు. ఫలితంగా ఈ ఏడాది రైతులు పండిస్తున్న మన పంటల ధరలన్నీ పడిపోయాయి. మిర్చి, పొగాకు, ధాన్యం, మినుములు, పత్తి, జీడి పిక్కలు, కోకో గింజల ధరలు గత ఏడాదికన్నా సగానికి సగం తగ్గించుకోవడం, లేదా అసలు కొనకపోవడం చూస్తున్నాము. అగ్రిమెంట్ రాకముందే ఇలా ఉంటే అగ్రిమెంట్ వస్తే ఎలా ఉంటుందో ఊహించాలంటేనే పరిస్థితి భయానకంగా ఉంది. అమెరికా కంపెనీలపై వ్యాజ్యాలు వేసే విధానం రద్దు చేయాలన్నది అగ్రిమెంట్‌లో అమెరికా కోరుతున్న మరొక షరతు. ఇప్పటికే బహుళజాతి కంపెనీలకు లొంగిన భారత ప్రభుత్వం విత్తన చట్టాన్ని పక్కన పెట్టింది. ప్రత్తి పంటకు మాత్రమే ఉన్నది. నాసిరకం విత్తనాల వల్ల రైతులు నష్టపోతే కోర్టుకు వెళ్లే అవకాశం ఉంది. ఈ అవకాశం ఉండగానే కంపెనీలు కోర్టు తీర్పులకు సైతం లెక్కచేయకుండా రైతులను ముప్పతిప్పలు పెడుతున్నాయి. కోర్టుకు వెళ్లే అవకాశం లేకుండా చేస్తే కంపెనీల ఇష్టారాజ్యం అవుతుంది. నాసిరకం విత్తనాలు, క్రిమిసంహారకాలు రైతులను తీవ్రంగా నష్టపరుస్తాయి. కేంద్ర వ్యవసాయ రైతు సంక్షేమ శాఖ వ్యవసాయ మార్కెటింగ్ జాతీయ విధాన పత్రం విడుదల చేసింది. పత్రం విడుదల చేసిన 15 రోజుల లోపల అభ్యంతరాలు ఉంటే తెలియజేయమని చెప్పింది. ఈ పత్రాన్ని పరిశీలిస్తే రెండు అంశాలు స్పష్టం అవుతున్నాయి. 2020లో అప్రజాస్వామికంగా తెచ్చిన మూడు వ్యవసాయ నల్ల చట్టాల స్థానంలో కార్పొరేట్ల దోపిడీకి అనుకూలమైన విధానాలను దొడ్డి దారిన అమలుకు పూనుకోవడం. విదేశీ, స్వదేశీ కార్పొరేట్ కంపెనీలు మన వ్యవసాయ మార్కెట్లలో స్వేచ్ఛగా ప్రవేశించి అయిన కాడికి మన రైతాంగాన్ని దోపిడీ చేయడం. ఇప్పుడున్న మార్కెట్ చట్టానికి 12 సవరణలు చేసింది. సవరణలు అన్నీ విదేశీ, స్వదేశీ, కార్పొరేట్ శక్తులు, ఎగుమతి దిగుమతి వ్యాపారులు మన వ్యవసాయ మార్కెట్లలో స్వేచ్ఛగా జొరబడి మన రైతులను దోపిడీ చేయడానికి వీలు కల్పించేవే. ఎగుమతి దిగుమతి దారులు, ప్రాసెసింగ్ కంపెనీలు మనకున్న సంస్థగత మార్కెట్ యార్డులు, ఎఫ్‌సిఐ, సిడబ్ల్యుసి, వేర్‌హౌసింగ్ గోడౌన్లను స్వేచ్ఛగా వినియోగించుకోవడానికి వీలు కల్పించేవే. ఇప్పటికే 2 లక్షల టన్నులు నిల్వ సామర్థ్యం కలిగిన గోడౌన్లు అదానికి అప్పగించారు. ఈ విధానం ప్రకారం పంటలకు మద్దతు ధరల విధానం ఉండదు. రైతులు తమ పంటలను కంపెనీల, వ్యాపార వర్గాల దయాదాక్షిణ్యాలపై ఆధారపడి అమ్ముకోవాల్సి రావడం తప్ప గత్యంతరం ఉండదు. ప్రభుత్వ ఏజెన్సీలేవీ మార్కెట్లో కొనుగోలు చేయవు. ఈ విధానాలు రద్దు చేసిన చట్టాల కన్నా మరింత ప్రమాదకరమైనవి. సరళీకరణ విధానాల పుణ్యమా అని వ్యవసాయ రంగం సంక్షోభానికి గురైంది. రైతు పండించిన పంటలకు మద్దతు ధరలు లేకుండా పోయాయి. ఫలితంగా రైతాంగం రుణగ్రస్తులయ్యారు. మద్దతు ధరల కన్నా తక్కువకు అమ్మడం, కొనడం వలన రైతాంగం ఏటా రూ.2 లక్షల కోట్లు కోల్పోతున్నారని అంచనా. దేశంలో రైతు సంఘాలు చేసిన పోరాట ఫలితంగా డాఎం స్వామినాథన్ కమిషన్ ఏర్పడింది. స్వామినాథన్ కమిషన్ వ్యవసాయ సంక్షోభం పరిష్కారానికి అనేక విలువైన సూచనలు చేసింది. ఆ సూచనలలో అత్యంత కీలకమైనది రైతు పండించిన పంటలకు మద్దతు ధరలు కల్పించడం. స్వామినాథన్ సమగ్ర ఉత్పత్తి ఖర్చులకు అదనంగా 50 శాతం కలిపి పంటల ధరలు నిర్ణయించాలని, ఆ ధరల అమలుకు పటిష్టమైన చట్టం చేయాలని సూచించారు. దానిని సి2 ప్లస్ 50 శాతం ఫార్ములాగా పేర్కొన్నారు. దేశంలోని రైతు సంఘాలు సి2 ప్లస్ 50 శాతం ఫార్ములా అమలు కోసం, రైతు రుణ విముక్తి కోసం పోరాటం సాగించిన క్రమంలో బిజెపి ఎన్నికలలో అమలుకు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చింది. అధికారంలోకి వచ్చాక మోసగించింది. రైతులు కోరుతున్న చట్టాలకు మారుగా కార్పొరేట్ శక్తులకు అప్పగించేందుకు మూడు నల్ల చట్టాలను తెచ్చింది. 13 మాసాల రైతాంగ పోరాట ఫలితంగా అవి రద్దయ్యాయి. ఆ సందర్భంగా రైతు సంఘాలకు రాత పూర్వకంగా ఇచ్చిన హామీని తుంగలో తొక్కి కార్పొరేట్ అనుకూలమైన విధానాలతో వ్యవసాయ మార్కెటింగ్ జాతీయ విధానం రూపొందించింది. బిజెపి ప్రభుత్వం భారత రైతాంగానికి ద్రోహం చేసింది. వ్యవసాయ రంగాన్ని విదేశీ, స్వదేశీ, కార్పొరేట్ శక్తులకు అప్పగించేందుకే వ్యవసాయ మార్కెటింగ్ జాతీయ విధాన పత్రం. దానితో పాటు మొత్తం మన వ్యవసాయ రంగాన్ని అదాని, అంబానీలకు, సింజెంటా, పైనీర్, కార్గిల్, బేయర్, డూపాంట్ తదితర కార్పొరేట్ కంపెనీలకు అప్పగించడానికి సిద్ధం అవుతుంది. ‘ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్, వ్యవసాయ మార్కెటింగ్ జాతీయ విధానం’ అమలైతే మన వ్యవసాయ రంగాన్ని బహుళజాతి కంపెనీల కబంధ హస్తాలకు అప్పగించడమే. నల్లచట్టాలను విధానం రద్దు చేయడం కోసం గతంలో 13 నెలలు పోరాడి ఎలా రద్దు చేయించుకున్నామో సి2 ప్లస్ 50 ధరల కోసం, రుణ విమోచన చట్టం కోసం అంతకన్నా మిన్నగా పోరాడాల్సిన అవసరం ఉంది. అందుకుగాను రైతాంగం, కౌలురైతులు, వ్యవసాయ కార్మికులు సన్నాహం కావాల్సి ఉంది.

# ఉప్పల్ ఏఎస్ఓను కలిసిన ఉప్పల్ బీజేపీ అధ్యక్షులు మార్నేని ఫణీంద్ర






**ఉప్పల్,మే14 (సూర్యరేఖ)** ఉప్పల్ ఏఎస్ఓ (అసిస్టెంట్ సివిల్ సప్లైఆఫీసర్) సంధ్యను ఉప్పల్ డివిజన్ బిజెపి అధ్యక్షులు మార్నేని ఫణిందర్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బిజెపి ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు మారినేని ఫణీంద్ర మాట్లాడుతూ. ఉప్పల్ సర్కిల్ లో ఎన్ని తెల్లరేషన్ కార్డుల దరఖాస్తులు వచ్చాయని,ఎన్ని జారీ చేశారని డివిజన్ పరిధిలో రేషన్ షాపుల వివరాలు, లబ్ధిదారునికి సన్న బియ్యం మొదలగు వివరాలు తెలుసుకోవడం జరిగిందని తెలిపారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చిత్రపటాలు ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా సంధ్య మాట్లాడుతూ...ఉప్పల్ సర్కిల్ పరిధిలో 20585 రేషన్ కార్డులకు దరఖాస్తులు వచ్చాయని, వాటిలోంచి 426 జారీ చేశామని మరో 1600 ఈనెల నాలుగో వారం వరకు జారీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు తీగ విఠల్ రావు ముదిరాజ్,దువ్వాళ రమేష్,తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్,అడెపు రమేష్,స్వామి గౌడ్,రాజుచారి, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే మదన్ మోహన్



**కామారెడ్డి,మే14(సూర్యరేఖ)** ఎల్లారెడ్డి నియోజకవర్గంలో గత 20 సంవత్సరాల నుండి ఎల్లారెడ్డి నియోజకవర్గ పేదలు సొంత ఇంటి కల కలగనే మిగిలిపోయింది. గత ప్రభుత్వ పాలకుల అసమర్థ పాలన వల్ల ఎల్లారెడ్డి నియోజకవర్గానికి ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా నిర్మించలేదు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 నెలల వ్యవధిలోనే నియోజకవర్గానికి 3500 డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు అయ్యాయి. అందులో భాగంగా బుధవారం గాంధారి మండలం గుర్జల్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ భూమి పూజ చేశారు. పేదల ఇంటి కలను సాకారం చేసే దిశగా ముందడుగు వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ మాట్లాడుతూ. ప్రజలకు సొంత ఇంటి ఉండడం ఒక కల. ప్రజలు అందరు తమకు సొంత ఇల్లు ఉండాలని కోరుకుంటారు. సొంత ఇంటి నిర్మాణం కొరకు భూమి పూజ చేసినందుకు చాల సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు ఎల్లారెడ్డి మండల అధ్యక్షులు,లబ్దిదారుల కుటుంబ సభ్యులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ కార్యకర్తలు,ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# అతి చిన్న వయస్సులోనే విశిష్ట వ్యూహాత్మక ఆలోచన,ఆటపై పట్టు






**మెహిదీపట్నం,మే14 (సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ చెస్ అసోసియేషన్ నిర్వాహించిన అండర్-7 వయస్సు గర్ల్స్ చెస్ ఛాంపియన్‌షిప్‌లో యువ చెస్ ప్రతిభావంతురాలు చిన్నారి జన్నమొల్ల విశిష్ట ప్రథమ స్థానం సాధించారు. కార్వాన్ అసెంబ్లీ,బాపు ఘాట్ ఎదురుగా లంగర్ హౌస్,జానకి నాగర్ లోని వారి నివాసంలో భారతీయ జనత పార్టీ అనుబంధ యువమోర్చ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శులు పడాల అనంత కృష్ణ ఆధ్వర్యంలో శ్రేణుల బృందం చిన్నారి జన్నమొల్ల విశిష్టను సన్మానించి హృదయపూర్వక అభినందనలు తేలిపారు. ఈసందర్భంగా పడాల అనంత కృష్ణ మాట్లాడుతూ..కేవలం 7 సంవత్సరాలు అతి చిన్న వయస్సులోనే కృషి,వ్యూహాత్మక ఆలోచనతో ఆటపై ఉన్న పట్టు అభినందనీయమని అన్నారు. జూన్ 1 నుండి 5 వరకు ఒడిషాలోని ఖోర్థా,బారునీ టెంపుల్ రోడ్ లో నిర్వహించబడనున్న 38వ జాతీయ అండర్-7 ఓపెన్,గర్ల్స్ చెస్ చాంపియన్‌షిప్ లో తెలంగాణ రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహించనున్నారని పేర్కొన్నారు. ఈ అద్భుత విజయానికి చిన్నారి విశిష్టకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో చిన్నారి విశిష్ట మరిన్ని విజయాలు సాధించాలని కోరుకుంటున్నామని పడాల అనంత కృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రవణ్ డి.శ్రీకాంత్,నితీష్ రెడ్డి,ఉదయ్ గౌడ్ సంతోష్ అరుణ్ యాదవ్, తధితరులు పాల్గొన్నారు.



## తిరంగా యాత్ర కార్యక్రమ సన్నాహక సమావేశానికి హాజరుకావలి..

బిజెపి గోల్కొండ జిల్లా అధ్యక్షుడు టి.ఉమామహేంద్ర జీ



**మెహిదీపట్నం,మే14 (సూర్యరేఖ)** నాపల్లిలోని భారతియ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మే15న సాయంత్రం 5 గం.లకు తిరంగా యాత్ర కార్యక్రమ సన్నాహక సమావేశం ఉంటుందని బిజెపి గోల్కొండ జిల్లా అధ్యక్షుడు టి.ఉమామహేంద్రజీ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ...ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా గోషామహల్ ఎమ్మెల్యే టి.రాజా సింగ్,అతిధులుగా బిజెపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ఎస్.ప్రకాష్ రెడ్డి హాజరుకానున్నరని తేలిపారు. కావున భారతియ జనతా పార్టీ నాయకులు,పార్టీ అనుబంధ మోర్చాల నాయకులు కార్యకర్తలు జిల్లాల ఆఫీస్ బేరర్లు,రాష్ట్ర ఆఫీస్ బేరర్లు,సీనియర్ నాయకులు డివిజన్ అధ్యక్షులు,డివిజన్ ప్రబాహరీలు నియోజకవర్గ కన్వీనర్లు,పోటీ చేసిన ఎమ్మెల్యేలు,పోటీ చేసిన కార్పొరేటర్లు ఎన్నికైన కార్పొరేటర్లు తప్పకుండా హాజరు కావాలని గోల్కొండ జిల్లా అధ్యక్షుడు టి.ఉమామహేంద్ర పిలుపునిచ్చారు.

## ఉపాధి హమి పని ప్రదేశంలో హక్కుగా కనీస వసతులు కల్పించాలి..

డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్



**నిజాంపేట,మే14(సూర్యరేఖ)** ఉపాధి హమి కూలీలకు పని ప్రదేశంలో హక్కుగా నీరు,నీడ,వైద్య సౌకర్యాలను హక్కుగా కల్పించాలని దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) జాతీయ కార్యదర్శి పి.శంకర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం నిజాంపేట మండలం నందిగామలో ఉపాధి హమి పని ప్రదేశాన్ని సందర్శించి కనీస వసతుల కల్పనపై ఆరా తీశారు. నీరు,నీడ,వైద్య సౌకర్యం కల్పించడం లేదని కూలీలు అవెదన వ్యక్తం చేశారు. మెడికల్ కిట్స్ లేవ అని ఫీల్డ్ అసిస్టెంట్ ను ప్రశ్నించగా 20 ఏళ్ళ కింద ఇచ్చారని,అవి పనికి రాకుండా పొయాయన్నారు. వెంటనే ఎపిఒ శ్రీనివాస్ కు శంకర్ ఫొన్ చేసి పని ప్రదేశంలో కనీస వసతులు కల్పించాలని ప్రభుత్వ ఆదేశాలు జారి చెసినది కదా తెలుపగా త్వరగతిన కనీస వసతులు కల్పిస్తామని ఏపీఓ హామీ ఇచ్చారు. ఉదయం పది లోపు,సాయంత్రం నాలుగు గంటల తర్వాత పనులు చెసుకొని వడ దెబ్బకు గురి కాకుండా నివారణ చర్యలు తీసుకోవాలని ఒఅర్ఎస్ ప్యాకెట్ లను ఉపాధి కూలీలకు పంపిణీ చేయాలని ఫీల్డ్ అసిస్టెంట్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ జిల్లా అధ్యక్షుడు దుబాషి సంజీవ్,ఫీల్డ్ అసిస్టెంట్ ప్రేమలత కూలీలు దాసు,చంద్రం,బాలమల్లు, బాబు,స్వామి,యేసుమని,రాజవ్వ,లక్ష్మి,శిరీష, తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న కుటుంబానికి ఆర్థిక సహాయం..



**శివంపేట,మే14 (సూర్యరేఖ)** శివంపేట్ మండలంలోని పోతుల బొగుడ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త మైసయ్య గత రెండు రోజుల క్రితం బైక్ పై వెళ్తుండగా ప్రమాదం అవడంతో మైసయ్య ఆస్పత్రికి వెళ్లి పరామర్శించారు. అనంతరం రూ.5 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ప్రజల ఆపద్బాంధవుడు శివంపేట్ మండల పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ... ఏ ఆపద వచ్చినా నేను నీకు ఉంటానని భరోసా ఇచ్చాడు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మంద ప్రవీణ్, బిక్షపతి, నర్సింలు పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా పనులు




**సీఎం రేవంత్ రెడ్డి చొరవతో ఉప్పల్‌కు రూ.4 కోట్ల నిధులు..**
**సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన కార్పోరేటర్ రజితా పరమేశ్వర్ రెడ్డి**

**ఉప్పల్,మే14 (సూర్యరేఖ)** గతంలో అధికార పార్టీ ఎమ్మెల్యే ఉన్నా..ఉప్పల్ ప్రజల కష్టాలు తీరలేదు.నియోజకవర్గానికి నిధులు తేలేదు. అభివృద్ధి పనులను చేపట్టలేదు.నాడు మల్కాజ్‌గిరి ఎంపీగా,నేడు సీఎంగా ఉన్న రేవంత్‌రెడ్డి ఉప్పల్ ప్రాంత అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టారు. సమస్యల పరిష్కారం కోసం అహర్నిషలు కృషి చేసే ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ మందముల పరేమేశ్వర్ రెడ్డి సారధ్యంలో నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేలా కావాల్సినన్ని నిధులను మంజూరు చేయిస్తున్నారు ఉప్పల్ డివిజన్‌లోను కార్పోరేటర్ రజితా పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో పెండింగ్ పనులకు సైతం చకచకా అనుమతులు రావడంతో పాటు వేగంగా పనులు జరుగుతున్నాయి.ఉప్పల్ అభివృద్ది కోసం రూ.10కోట్ల ప్రత్యేక ఫండ్ ఇవ్వగా ఆ తర్వాత జంక్షన్ల అభివృద్ధికి నిధులు కేటాయించారు. ఉప్పల్ లో రూ.27 కోట్లతో నల్లచెరువు అభివృద్ధి, సుందరీకరణ పనులు జరుగుతున్నాయి.ఉప్పల్ డివిజన్ లో డ్రైనేజీ సమస్యకు చెక్ పెట్టేందుకు రూ.4కోట్ల నిధులు మంజూరు చేశారు.ఉప్పల్ డివిజన్ లో చాలా రోజులుగా డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేక ఇబ్బందిపడుతున్న ఆనంద్ నగర్ కాలనీ పద్మావతి కాలనీ,సెవన్ హిల్స్ కాలనీ వెంకటేశ్వరకాలనీ వాసుల ఇబ్బందులకు రూ.4 కోట్ల నిధులతో చేపట్టే పనులతో శాశ్వత పరిష్కారం లభించనుంది. మంగళవారం ఈ పనులను ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ మందముల పరమేశ్వర్‌రెడ్డి, కార్పొరేటర్ మందముల రజితాపరమేశ్వర్‌రెడ్డి, వివిధ విభాగాల అధికారులతో కలిసి పరిశీలించారు. సకాలంలో పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. తమ కాలనీలో ఎంతో కాలంగా ఎవరికి పట్టని సమస్యగా ఉన్న డ్రైనేజీ ఇబ్బందిని తీరుస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి కాలనీల వాసులు ధన్యవాదాలు తెలుపుతూ ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డిని కలిశారు.సమస్యను పరిష్కరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ అధికారులు సత్యనారాయణ,ఏఎమ్‌హెచ్‌ఓ రంజిత్,మోదుగు మోహన్ రెడ్డి,పద్మావతి కాలనీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి,బకారం లక్ష్మణ్,సెవెన్ హిల్స్ కాలనీ అధ్యక్షులు శ్రీధర్ గుప్తా,వెంకటేశ్వర కాలనీ అధ్యక్షులు నరసింహాచారి అంజిరెడ్డి,బాను ప్రకాష్,తుమ్మల దేవిరెడ్డి, సల్ల ప్రభాకర్ రెడ్డి,భాస్కర్ రెడ్డి,శ్రీనివాస్,ఎల్లయ్య సత్తయ్య,తుమ్మల దేవేందర్ రెడ్డి,వెంకటేష్ గౌడ్,సాంబశివుడు,బోడిగా మల్లేష్ గౌడ్,మురళి, అంజయ్య,నారాయణ,తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ భగాయత్ లో విషాదం





**నిన్న మిస్ అయ్యారు..నేడు శవాలై తేలారు**
**నీటి గుంతలో పడి ఇద్దరు చిన్నారులు మృతి..**
**నిర్మాణ దశలో ఉన్న కుల సంఘం**

**ఉప్పల్,మే14 (సూర్యరేఖ)** భవన నిర్మాణం పిల్లర్ గుంతలో పడి ఇద్దరు మైనర్ బాలురు దుర్మరణం పాలైన సంఘటన ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..జోగులాంబ గద్వాల జిల్లాకు చెందిన సుజాత,వెంకటేష్ దంపతులు బతుకుదెరువు కోసం హైదరాబాద్ కి వచ్చి ఉప్పల్ కుర్మా నగర్ లో ఉంటున్నారు.వీరికి ముగ్గురు సంతానం వారిలో ఇద్దరు కుమారులు పెద్ద కుమారుడు మణికంఠ (15),రెండో కుమారుడు అర్జున్ (8) ఒక కూతురు ఉన్నారు.మంగళవారం ఇద్దరు పిల్లలు కనిపించడం లేదని తల్లిదండ్రులు ఉప్పల్ పోలీస్ స్టేషన్లో మంగళవారం అర్ధరాత్రి దాటాక ఫిర్యాదు చేశారు.బుధవారం ఉదయం స్థానికులు గుంతలో తేలుతున్న మృతదేహాలను చూసి పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే సీఐ ఎలక్షన్ రెడ్డి, ఎస్ఐలు వీరితో పాటు హైడ్రా అధికారులు, డీఆర్ఎఫ్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకున్నారు. భగాయత్ లో కుల సంఘాల భవనానికి కేటాయించిన భూమిలో భవన నిర్మాణం జరుగుతున్న గుంతలో ఇద్దరు పిల్లల మృతదేహాలు లభ్యమయ్యాయి. పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు.ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఇద్దరు చిన్నారులు ఈతకు వచ్చి మరణించారా మరి ఏమైనా కారణాలు ఉన్నాయా అనే కోణంలో దర్యాప్తు చేపట్టారు. ఈ మేరకు ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## అఖిలభారత సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి..




**సార్వత్రిక సమ్మె పోస్టర్ ఆవిష్కరించిన నాయకులు**

**ఉప్పల్,మే14(సూర్యరేఖ)** ఈనెల 20వ తేదీన నిర్వహించ తలపెట్టిన అఖిలభారత సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ సిఐటియు ఏఐటియుసి బీఆర్టీయూ సంఘాల ఆధ్వర్యంలో బుధవారం సిఐటియు కార్యాలయం వద్ద పోస్టర్ ను నాయకులు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయా సంఘాల నాయకులు మాట్లాడుతూ. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కరోనా సమయంలో చర్చ లేకుండా తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ల అమలును అడ్డుకునేందుకు భారత దేశంలోని యావత్ కార్మికవర్గం మే 20 సమ్మెకు పిలుపునిచ్చినట్టు తెలిపారు.13 కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఈ సార్వత్రిక సమ్మె చేపట్టినట్టు తెలిపారు. కార్మిక చట్టాలు బలంగా ఉన్నప్పుడు కూడా కార్మికులకు చట్టాలు అరకొరగా మాత్రమే అమలు జరిగేవని ఇప్పుడు 44 కార్మిక చట్టాలను రద్దు చేసిన తర్వాత భారతీయ కార్మికులు బానిసల కంటే దారుణమైన పరిస్థితుల్లోకి నెట్టబడతారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు జీ.వెంకన్న,వెంకటేష్, పట్టాభి రామయ్య,ఏఐటీయూసీ నాయకులు జగ్గారెడ్డి, బిఆర్ టియు నాయకులు సంపత్ కుమార్,రాజ్ కుమార్,సైదులు తదితరులు పాల్గొన్నారు.

## అర్ధరాత్రి అకాల వర్షానికి తడిసిన వరి ధాన్యం..




**నిజాంపేట,మే14(సూర్యరేఖ)** మండల కేంద్రంలో బుధవారం అర్ధరాత్రి కురిసిన అకాల వర్షానికి వరి ధాన్యం తడిసి ముద్దయ్యాయి. రైతులు వడ్ల కుప్పలపై టాపర్లు వేసినప్పటికీ వరి ధాన్యం తడిసిపోవడంతో రైతులు ఆందోళన గురవుతున్నారు.ఇకనైనా ప్రభుత్వాధికారులు స్పందించి తడిసిన వరి ధాన్యం కూడా కొనుగోలు చేసినట్లయితే రైతులకు మేలు చేసిన వారు అవుతారని రైతులు అధికారులను వేడుకుంటున్నారు.సెంటర్ కు మరికొన్ని లారీలను ఏర్పాటు చేయాలని రైతులు కోరారు.

## రైస్ మిల్ ను సందర్శించిన తహసిల్దార్ శ్రీనివాస్.



**నిజాంపేట,మే14(సూర్యరేఖ)** రైస్ మిల్లులకు ధాన్యం తరలించేటప్పుడు జాగ్రత్తలు చేపట్టాలని నిజాంపేట తాహసిల్దార్ శ్రీనివాస్ అన్నారు.ఈ మేరకు నిజాంపేట మండల పరిధిలోని కల్వకుంట సదాశివ ఇండస్ట్రీ రైస్ మిల్ ను బుధవారం సందర్శించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ...కొనుగోలు కేంద్రాల నుండి వచ్చిన లారీలను త్వరతగతిన అన్ లోడ్ చేసి పంపించాలని,రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలన్నారు.రైతుల కూడా వరి ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించేటప్పుడు నాణ్యత ప్రమాణాలను పాటించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ ప్రీతి,రైస్ మిల్ నిర్వాహకులు గంగాధర్,నవీన్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శంభాజీ మహారాజ్ జయంతి..




**అందోల్,మే14(సూర్యరేఖ)**ఛత్రపతి శివాజీ తనయుడు హిందూ సామ్రాట్ ఛత్రపతి శంభాజీ జయంతి వేడుకలను బుధవారం ఛత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా మండలకేంద్రమైన రాయికోడ్ లో వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శంభాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ...హిందూ సామ్రాజ్యం కోసం ప్రాణాలకు తెగించి పోరాటం చేసిన మహాయోధుడు శంభాజీ మహారాజ్ అని అన్నారు.నేటి యువత శంభాజీని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు.శంభాజీ మహారాజ్ శివాజీ వారసత్వాన్ని పునికిపుచ్చుకొని,మరాఠా సామ్రాజ్యాన్ని బలపరిచిన గొప్ప యోధుడిగా చరిత్రలో నిలిచిపోయారని పేర్కొన్నారు. దేశభక్తి ప్రతి ఒక్కరికి ప్రేరణనిచ్చే విధంగా ఉంటాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఛత్రపతి శివాజీ యూత్ సభ్యులు, పిల్లలు పెద్దలు యువకులు,తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం కమిషనర్ గా నియమితులైన పివి.శ్రీనివాస్ ను అభినందించిన జన సమితి నేతలు





**హైదరాబాద్,మే14 (సూర్యరేఖ)** రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్ గా నియమితులైన సీనియర్ జర్నలిస్టు పీ.వీ.శ్రీనివాస్ ను తెలంగాణ జన సమితి నేతలు కలిసి అభినందించారు.అబిడ్స్ లోని మోజంజాయి మార్కెట్లో గల సమాచార శాఖ కార్యాలయంలో పూల బొకే ఇచ్చి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా తెలంగాణ జన సమితి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎం. నరసయ్య మాట్లాడుతూ...పివి శ్రీనివాస్ సీనియర్ జర్నలిస్టుగా తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయన సేవలను గుర్తించి సమాచార హక్కు చట్టం కమిషనర్ గా నియమించడం అభినందనీయమని అన్నారు. పి.వి.శ్రీనివాసులు కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో బీసీ జన సమితి అధ్యక్షుడు ఎస్.జస్వంత్ కుమార్,నగర ప్రధాన కార్యదర్శి బట్టల రామచందర్,ఉపాధ్యక్షులు జయపాల్ రెడ్డి లక్ష్మణ్, కోశాధికారి సురేష్ కుమార్,నాయకులు అనిల్ సేల్, కెవి,తదితరులు పాల్గొన్నారు.

**-పీవీ శ్రీనివాస్ కు శుభాకాంక్షలు తెలిపిన -గ్రేటర్ ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ సయ్యద్ ఇమామ్..**

గ్రేటర్ ఇన్ఫ్రా నేతృత్వంలో గ్రేటర్ ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ సయ్యద్ ఇమామ్ నూతనంగా నియమితులైన కమిషనర్ పీవీ శ్రీనివాస్ ను అభినందించారు.సంస్థ కార్యాలయం లో పూల బొకే ఇచ్చి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో గ్రేటర్ ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ సీనియర్ డైరెక్టర్లు చింతరెడ్డి వీరారెడ్డి, సయ్యద్ కాసిఫ్ తదితరులు ఉన్నారు.

# 3.17 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం రైతుల నుండి సేకరణ

**జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**



**కామారెడ్డి,మే14(సూర్యరేఖ)** జిల్లాలో 2024-25 రబీ సీజన్ కు సంబంధించి ధాన్యం కొనుగోలు జోరుగా కొనసాగుతున్నదని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 446 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వార ఇప్పటి వరకు 58655 మంది రైతుల నుండి 735 కోట్ల విలువైన 3.17 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణతో రాష్ట్రంలో కామారెడ్డి జిల్లా తృతీయ స్థానంలో నిలిచిందని తెలిపారు.దీంట్లో 1.49 మెట్రిక్ టన్నుల దొడ్డు రకం, 1.67 లక్షల మెట్రిక్ టన్నుల సన్న రకం ధాన్యం కొనుగోలు చేశామని,ఇప్పటి వరకు 44204 రైతులకు గాను 616.10 కోట్ల వరకు డబ్బులు చెల్లింపులు కూడా పూర్తయ్యాయని తెలిపారు.గతేడాది పోలిస్తే అనగా రబీ 2023-24 ఇదే సమయానికి 45068 రైతుల నుండి 2.31 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేయగా,అదేవిధంగా ఆ క్రిందటి ఏడాది అనగా రబీ 2022-23 సీజన్ లో 25167 రైతుల వద్ద నుంచి 1.30 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యంను కొనుగోలు చేశామన్నారు.గత రెండు సీజన్ లతో పోలిస్తే ఈ రబీ సీజన్ లో ధాన్యం కొనుగోళు ్ళ,రైతులకు చెల్లింపులు 40 అధికంగా చేయడం జరిగిందని తెలిపారు.ఇప్పటి వరకు సన్న రకం ధాన్యం అమ్మిన 16109 మంది రైతులకు బోనస్ చెల్లింపులకు రూ.66.23 కోట్లు ప్రభుత్వానికి సిఫార్సు చేశామన్నారు.అలాగే జిల్లా వ్యాప్తంగా ఉన్న కొనుగోలు కేంద్రాలలో అకాల వర్షాలను దృష్టిలో ఉంచుకొని కేంద్రాలలో తగినన్ని టార్పాలిన్ లను ఏర్పాటు చేయాలనీ మార్కెటింగ్ శాఖ వారికి సూచించారు.అలాగే రైతులు తమ వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలో అమ్ముకునే క్రమములో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.


# గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి శ్రీనివాస్ అవకతవకలపై దర్యాప్తు చేసి శాఖపరమైన చర్యలు తీసుకోవలి

## కార్వాన్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఇంచార్జ్ టి.జీవన్ సింగ్

**మెహిదీపట్నం,మే14 (సూర్యరేఖ)** గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటి కార్యదర్శి శ్రీనివాస్ అవకతవకలపై దర్యాప్తు చేసి శాఖపరమైన చర్యలు తీసుకోవలసినదిగా కోరుతూ హైదరాబాద్,ట్యాంక్ బండ్,బి.ఆర్.కె.ఆర్ భవన్ లోని మార్కెటింగ్ శాఖ సంచాలకులు శరత్ ను మర్యాదపూర్వకంగా బీఆర్ఎస్ కార్వాన్ నియోజకవర్గం ఇంచార్జి టి.జీవన్ సింగ్ కలిశారు.అనంతరం వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో టి.జీవన్ సింగ్ మాట్లాడుతూ...గతంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటి చిల్లర,టోకు వర్తకులు కలిసి ఒకే ప్రాంగణంలో వ్యాపారం చేస్తుండేవారని అన్నారు.గత 5 సం౹౹ల క్రితం నాటి ప్రభుత్వ చొరవతో టోకు వ్యాపారులకు,రిటైల్ వ్యాపారులకు ప్రత్యేకమైన స్థలమును కేటాయించి రిటైల్ వ్యాపారులకు అంబేద్కర్ రిటైల్ మార్కెట్ పేరుతో పూల మార్కెట్ ప్రక్కన గల స్థలములో వారిని తరలించడం జరిగిందని అన్నారు.గత సంవత్సరం క్రితం వరకు వ్యాపారస్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండ తమ వ్యాపారాలు చేసుకుంటున్నారు.ఇటీవలె కార్యదర్శిగా నియమితులైన శ్రీనివాస్ ప్రోద్బలంతో టోకు వ్యాపారస్తులు 5,10 కిలోల ప్యాకెట్లు చేసి విక్రయించడం వలన రిటైల్ వ్యాపారుల వ్యాపారం తీవ్రంగా దెబ్బతిన్నాయని,వీరు ఆర్థికంగా అనేక సమస్యలు ఎదుర్కొంటున్నార న్నారు.ఈ విషయమై అనేక సార్లు రిటైల్ వ్యాపారులు సంబందిత అధికారి మార్కెట్ కార్యదర్శి శ్రీనివాస్,పాలక మండలి దృష్టికి తీసుకెళ్ళినా ఎలాంటి ప్రయోజనం లేకుండ పోయిందని అన్నారు.అంతేకాకుండా టమాట లోడు విషయంలో అనేక అవకతవకలకు పాల్పడుతూ ప్రభుత్వానికి తీవ్ర నష్టం చేకురుస్తున్న కార్యదర్శి శ్రీనివాస్ పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.రిటైల్ వ్యాపారుల జీవితాలను ఆదుకోవలసినదిగా మార్కెటింగ్ శాఖ సంచాలకులు శరత్ ను కోరడం జరిగిందని జీవన్ సింగ్ అన్నారు



## ఘనంగా ధ్వజ శిఖర ప్రతిష్ట మహంకాళమ్మ కళ్యాణ మహోత్సవం..



**నిజాంపేట,మే14(సూర్యరేఖ)** మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో బుధవారం మున్నూరు కాపు కులస్తుల ఆరాధ్య దైవమైనటువంటి మహంకాళమ్మ మొదటి వార్షికోత్సవంలో భాగంగా మూడవరోజు ధ్వజ శిఖర ప్రతిష్ట కార్యక్రమంతో పాటు శ్రీ మహంకాళమ్మ కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించామన్నారు.ఈ కళ్యాణ మహోత్సవంలో గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారని అన్నారు.అనంతరం అన్నదాన వితరణ కార్యక్రమం చేపట్టారు. సాయంకాల సమయంలో శ్రీమహంకాళమ్మకు బోనాలను సమర్పించామన్నారు.ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘ సభ్యులు లక్ష్మీనారాయణ,ఆకుల తిరుమల్,ఆకులసత్తయ్య,భాజకిష్టయ్య,బాజ రమేష్ బాజ రవీందర్,ఆకుల మహేందర్ మహిపాల్ కుమార్ రాజు ఆకుల ప్రశాంత్,తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుని కుటుంబానికి రూ.25 వేల ఆర్థిక సాయం..

**కంఠారెడ్డి తిరుపతిరెడ్డి**




**నిజాంపేట,మే14(సూర్యరేఖ)** మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ ఉద్యమకారుడు మహమ్మద్ ముస్తఫా(28) ఇటీవల అనారోగ్యంతో మరణించడం జరిగింది.ఇట్టి విషయాన్ని తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నియోజకవర్గ ఇన్చార్జ్ కంఠారెడ్డి తిరుపతిరెడ్డి, ముస్తఫా కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి రూ.25 వేలను అందజేస్తామని హామీ ఇచ్చారు.బీఆర్ఎస్ పార్టీలో చురుకైన కార్యకర్తగా పనిచేసిన ముస్తఫా మరణం జీర్ణించుకోలేకపోతున్నామన్నారు.వారి క ుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జితేందర్ గౌడ్, రామాయంపేట నిజాంపేట కల్వకుంట సొసైటీ చైర్మన్లు బాపురెడ్డి,బాజాచంద్రం,అందే కొండల్ రెడ్డి,మాజీ ఎంపిటిసి బాల్రెడ్డి,భాస్కరరావు, నాగరాజు సంగుస్వామి ఆకుల మహేష్, మావురంరాజు,గోపరి నర్సింలు,పున్న వెంకటస్వామి రాములుగౌడ్, శ్రీకాంత్ సాగర్,నారాగౌడ్, నగేష్ రాము లక్ష్మణ్,తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాలకు ఆర్థిక సహాయం





**శివంపేట,మే14(సూర్య రేఖ)**దొంతి గ్రామంలో వడ్డే శేఖర్ నిన్న మరణించిన విషయం గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న శివంపేట్ మండల పీఏసీఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి వారి కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేశారు.అదేవిధంగా పాంబండ గ్రామానికి చెందిన తాటికొండ శివమ్మ మంగళవారం మరణించిన విషయం గ్రామస్తులు ద్వారా తెలుసుకొని వారి కుటుంబానికి సొంత నిధులు రూ.5 వేలు అందజేశారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి,సుక్క శీను,భాస్కర్ రెడ్డి,శివుడు,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్,హరీష్ రావు,రాగిడి లక్ష్మారెడ్డి,ల ఆశీస్సులు తీసుకున్న పిల్లి నాగరాజు





**ఉప్పల్,మే14 (సూర్యరేఖ)** ఉప్పల్ 10వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పిల్లి నాగరాజు జన్మదినం సందర్భంగా బుధవారం బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల శాసన సభ్యులు కల్వకుంట్ల తారక రామారావుని కలిసి పిల్లి నాగరాజు ఆశీర్వాదం తీసుకున్నారు. అలాగే మాజీ మంత్రి హరీష్ రావు, మల్కాజ్గిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి రాగిరి లక్ష్మారెడ్డి,లను కలిసి జన్మదినోత్సవ సందర్భంగా పిల్లి నాగరాజు కలిసి వారి ఆశీస్సులు పొందారు.ఈ సందర్భంగా కేటీఆర్,హరీష్ రావు, రాగిడి లక్ష్మారెడ్డి,లు పిల్లి నాగరాజును ఘనంగా సత్కరించారు.ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# నవరంగ్ గూడ,వాసవినగర్,లలో డ్రైనేజీ సమస్య పరిష్కారానికి కృషి





## ఆకారపు అరుణ్ పటేల్

**ఉప్పల్,మే14 (సూర్యరేఖ)** హబ్సిగూడ డివిజన్ పరిధిలోని నవరంగ్ గూడ, వాసవినగర్ లో డ్రైనేజీ సమస్య పరిష్కరించేందుకు జలమండలి అధికారులతో కలిసి ఉప్పల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ స్థానికులతో కలిసి పర్యటించారు.ఆకారపు అరుణ్ పటేల్ చొరవతో నవరంగ్ గూడ లైన్,వాసవినగర్ స్ట్రీట్ నెంబర్ 3,4 లలో డ్రైనేజీ సమస్య పరిష్కారం కోసం వాటర్ వర్క్ అధికారులతో పర్యటించి సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపడతామని తెలిపారు. రెండు మూడు రోజుల్లో పూర్తిచేయడానికి పరిష్కరిస్తారని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ రవీందర్, ఇన్స్పెక్టర్ కిషన్,సీనియర్ కాంగ్రెస్ బిళ్ళకంటి యాదయ్య,జిల్లా ప్రధాన కార్యదర్శి కిషోర్,జంగీర్, లక్ష్మి,పాషా,లింగ రెడ్డి సంపత్ నగేష్,ప్రేమలత కాలనీవాసులు పాల్గొన్నారు.

# మణికొండలో ప్రజల సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యం


## ఆ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ





**మణికొండ,మే14(సూర్యరేఖ)** మణికొండలో ప్రజల సమస్యల పరిష్కారమే బీఆర్ఎస్ పార్టీ ప్రధాన లక్ష్యమని ఆ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ అన్నారు.ఎక్కడ ఎలాంటి సమస్యలు తలెత్తినా క్షేత్ర స్థాయిలో పర్యటించి సమస్యలను తెలుసుకోవడం,వాటి పరిష్కారానికి అధికారులను కలిసి పరిష్కారానికి చర్యలు చేపడుతామన్నారు.మున్సిపల్ బీఆర్ఎస్ పార్టీ గుడ్ మార్నింగ్ మణికొండ పేరిట ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.అందులో భాగంగా అల్కాపూర్ టౌన్షిప్ రోడ్ నెంబర్ 4,పక్కన ఉన్న రోడ్లలోనీ స్థానికులను కలిశారు.సెక్టార్ వన్ డి బ్లాక్ రోడ్ నెంబర్ 4లో పూర్తిస్థాయిలో రోడ్డు నిర్మించాల్సిన అవసరం ఉందని,ఈ నిర్మించవలసిన రోడ్డు పక్కన చెత్త కుప్పలు దర్శనమిస్తున్నాయన్నారు. అల్కాపూర్ టౌన్షిప్ నుంచి నార్సింగ్ రోడ్డు,సాయి గౌతమ్ కాలనీ మీదుగా పుప్పాలగూడ రోడ్లు చాలా కాలం నుంచి అందుబాటులోకి రాని కారణంగా అల్కాపూర్ టౌన్షిప్ నుంచి వచ్చే ట్రాఫిక్కు సరైన రోడ్డు మార్గం లేక స్థానికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారన్నారు.కావున రాష్ట్ర ప్రభుత్వం అటు కేంద్ర డిఫెన్స్ డిపార్ట్మెంట్ తో హెచ్ఆర్డీసిఎల్ ద్వారా రోడ్ల నిర్మాణాన్ని పూర్తి చేయాలని స్థానికులు కోరుతున్నారన్నారు.వీధి కుక్కల బెడద స్థానికంగా ఎక్కువగా ఉందని తెలియజేశారు. ఇప్పటికే పలుమార్లు మణికొండ బి.ఆర్.ఎస్ పార్టీ మున్సిపల్ కమిషనర్ వారి దృష్టికి ఈ సమస్య గురించి వివరించామని,అంతేకాదు వీధి కుక్కల సంరక్షణ కొరకు వాటికి షెల్టర్ హోమ్స్ నిర్మించాలని కోరడమైందన్నారు.ఒకపక్క ప్రభుత్వ ఖాళీ స్థలాలు అన్యకాంతమై పోతుంటే రెవెన్యూ అధికారులు మున్సిపల్ అధికారులు ఏ మాత్రం పట్టించుకోకుండా ప్రభుత్వ ఖాళీ స్థలాలను ప్రజా ఉపయోగాలకు వాడకుండా చోద్యం చూస్తున్నారన్నారు.కావున అధికారులు తక్షణమే స్పందించి ప్రభుత్వ ఖాళీ స్థలాల్లో ప్రజలకు ఉపయోగపడే విధంగా చర్యలు చేపట్టాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు డిమాండ్ చేస్తున్నారన్నారు.అల్కాపూర్ టౌన్షిప్ వాసులు తీవ్ర నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్న విషయాన్ని హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స అధికారుల దృష్టికి తేవడం ద్వారా వారు తగు చర్యలు తీసుకోవాలని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కుంభగల్ల ధనరాజ్,గుట్టమీద నరేందర్ ఉపేంద్రనాథ్ రెడ్డి రాజేంద్రప్రసాద్,సంఘం శ్రీకాంత్ భానుచందర్, ఆరీఫ్ మహమ్మద్ శ్రీధర్,షేక్ ఆరీఫ్,సుమ నళిని చెరుకూరి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## గురు పీఠ విగ్రహ ప్రతిష్ట మహొత్సవానికి ఆహ్వాన పత్రిక..



**శివంపేట,మే14 (సూర్యరేఖ)** శివంపేట మండలంలోని గూడూరు గ్రామంలో స్థాపించిన గురు పీఠంలోని విగ్రహ ప్రతిష్టాపనకు రిటైర్డ్ సెషన్ జడ్జ్ ప్రస్తుతం సీనియర్ హైకోర్టు అడ్వకేట్ వి.బలరాం,దత్తాత్రేయ పంచాయతనం,శ్రీ షిరిడి సాయిబాబా దివ్యమూర్తుల ప్రాణప్రతిష్ట కార్యక్రమం జూన్ 3 తేదీ నుంచి 5వ తేదీ వరకు జరిగే ప్రతిష్ట కార్యక్రమంలో హాజరుకావాలని కోరారు.ఆ దత్తాత్రేయ స్వామి,షిరిడి సాయిబాబా ఆశీస్సులు పొందాలని కోరుతూ శ్రీగురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ వ్యవసాయకులు హైకోర్టు సీనియర్ న్యాయవాది జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్ ఆహ్వాన పత్రికను అందజేశారు.

## ఘనంగా శివ సాయి ఆంజనేయ స్వామి మందిర రెండవ వార్షికోత్సవం..

పాల్గొన్న రాజేంద్రనగర్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జీ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి



**రాజేంద్రనగర్,మే14(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ బుద్వేల్ భగవత్ గూడ శ్రీ భవాని శివ సాయి ఆంజనేయ స్వామి మందిర రెండవ వార్షికోత్సవంలో పాల్గొనడం సంతోషంగా ఉందని రాజేంద్రనగర్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ...ఆంజనేయ స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ లీడర్ కోలన్ సుభాష్ రెడ్డి,దేవిరెడ్డి రాజుగోపాల్ రెడ్డి,పచ్చ శ్రీనివాసులు,జేఏసీ అధ్యక్షుడు రమేష్,తనీష్ గౌడ్,అఖిలేష్,రాజేష్,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అసత్య ప్రచారాన్ని నమ్మొద్దు

కైలాస్ శ్రీనివాసరావు



**కామారెడ్డి,మే14(సూర్య రేఖ)** రాష్ట్రంలో నిరుద్యోగులకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ తొమ్మిది వేల కోట్లతో రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రారంభించిందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కైలా శ్రీనివాస్ రావు తెలిపారు.కొందరు వ్యక్తులు స్కీంకు సంబంధించి సిబిల్ స్కోర్ పేరుతో అసత్య ప్రచారం చేస్తున్నారని,ఫేక్ ప్రచారాలను యువత నమ్మొద్దని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని జూన్ 2 వ తేదీన రాజీవ్ యువ వికాసం లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూభారతి చట్టంతో రాష్ట్రంలోని భూ సమస్యలను తీరిపోతాయని ఆయన తెలిపారు.

# ఆత్మీయులు,ఆప్తుల మధ్య ఘనంగా లయన్ బుడ్డ భాగ్యరాజు జన్మదిన వేడుకలు

### చరవాణి ద్వార భాగ్యరాజుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర,జిల్లా,మండల స్థాయి నేతలు..

### భవిష్యత్ లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని దీవెనలు అందించిన ప్రముఖులు..

### తూప్రాన్ మున్సిపల్ 8వ వార్డులో నిరుపేదలకు 12 రకాల నిత్యావసర సరుకుల పంపిణీ..





**చేగుంట,మే14 (సూర్యరేఖ)** మెదక్ జిల్లా చేగుంట మండలంలోని చందాయిపేట కాంగ్రెస్ నాయకుడు బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్ పుట్టినరోజు వేడుకలు ఆత్మీయులు,ఆప్తుల ఆశీర్వాదాలతో వేడుకలు ఘనంగా జరిగాయి. బుధవారం ఉదయం నుంచే రాష్ట్ర,జిల్లా,మండల స్థాయి ప్రముఖులు చరవాణి ద్వార భాగ్యరాజుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి అభినందించి ఆశీర్వదించారు.తూప్రాన్ మున్సిపల్ పోతరాజుపల్లి, గీతారెడ్డి కాలనీ 8వ వార్డులోని నిరుపేదలకు 12 రకాల నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. భాగ్యరాజుకు దీనితో అటు ప్రముఖుల దీవెనలు, నిరుపేదల ఆశీర్వాదాలు లభించాయి.ఈ సందర్భంగా దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...భాగ్యరాజుకు హృదయ పూర్వక అభినందనలు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వాదిస్తున్నాని అన్నారు. భవిష్యత్ లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు. అనంతరం దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఫోన్ లో మాట్లాడుతూ...జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ నీ కోరికలన్నీ నెరవేరాలని ఆకాంక్షించారు.అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయికుమార్ మాట్లాడుతూ... ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని సూచించారు.అనంతరం ఫిషరీస్ డైరెక్టర్ గడప దేవేందర్ మాట్లాడుతూ. ఎన్నటికీ తరగని ఆయురారోగ్యంతో జీవించాలని కోరుతూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు మాట్లాడుతూ... 41 ఏళ్ల పూర్తి చేసుకొని 42వ వసంతంలోకి అడుగుతున్న భాగ్యరాజుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మెదక్ జిల్లా డిసిసి అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్ మాట్లాడుతూ.. 42వ నూతన వసంతంలోకి అడుగిడుతున్న శుభసందర్భంలో భాగ్యరాజు నూతన భావాలకు,సరికొత్త ఆలోచనలకు బాటలు వేయాలని ఆశీర్వాదిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రాష్ట్ర సర్పంచ్ ల ఫోరం మాజీ అధ్యక్షులు చిట్కుల మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ. ఎప్పటికప్పుడు ఒక నూతనత్వాన్ని అపాధించుకుంటూ ముందుకు సాగిపోవాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ. ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆరోగ్యంగా అష్టఐస్వర్యాలతో సంతోషంగా జీవించాలని కోరుతూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ జానకిరామ్ మాట్లాడుతూ.. ముందుగా కేక్ కట్ చేయించి, తలపాగా ధరించిపిచ్చి పూల మాల,శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా లయన్ డాక్టర్ జానకిరామ్ మాట్లాడుతూ...బర్త్ డే భాయ్ భాగ్యరాజు కింది స్థాయి నుంచి అంచలంచెలుగా ఎదుగుతూ సర్పంచ్ గా,ఎంపీటీసీగా సేవలందించిన మహనీయుడని వారి సేవలను శ్లాఘించారు.నేడు మరో అడుగు ముందుకు వేసి తూప్రాన్ మున్సిపల్ పోతరాజుపల్లి,గీతారెడ్డి కాలనీలో 8వ వార్డ్ కౌన్సిలర్ గా గెలిచి ఈ ప్రాంత ప్రజలకు సేవ చేయాలని ఆశిస్తూ అశ్వ్రాధించారు. భాగ్యరాజు వేసే ప్రతి అడుగు,గడిపే ప్రతి ఘడియ,పలికే ప్రతి పలుకు,చేసే ప్రతి చర్య ఉన్నత ఆలోచనలతో ముందుకు సాగిపోవాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో చెగుంట మార్కెట్ కమిటీ చైర్మన్ రజనకు ప్రవీణ్ కుమార్,వడియారం సర్పంచ్ నర్సింలు,కౌన్సిలర్ కుమ్మరి రఘుపతి,అర్.ఎం.పి, పీఎంపీ డాక్టర్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ అప్సర్ భాయ్,హజార్,సమీర్,గరిగె నర్సింగ్ రావు, కుమ్మరి రమేష్,రాము,ఆకుల కుమార్,బల్ రాంరెడ్డి, మంజు బేరి నాగరాజ్,శేకులు యాదవ్ ఇస్లాంపూర్ వెంకటేష్,అచ్యుత్ రెడ్డి,హరిహర ప్రింటింగ్ ప్రెస్ యాజమాని,జర్నలిస్ట్ మచ్చ యాదగిరి,దొంతి యాదగిరి,డి.సత్యనారాయణ యాదవ్,మహేష్ యాదవ్,లంబ వెంకటేష్,తాటి విశ్వం,కిష్టాపూర్ రవి, అరిగే శ్రీనివాస్,రమేష్ యాదవ్,మోటార్ మెకానిక్ లయన్ రావు,బోయినీ రాజు,తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్ పథకాలు పేదలకు వరంలాంటిది





చెక్కులు అందించిన ఎమ్మెల్యే గడ్డం వినోద్

**బెల్లంపల్లి,మే14 (సూర్యరేఖ)** కళ్యాణలక్ష్మి ,షాదీ ముబారక్ పథకాలు పేద ప్రజలకు వరంలాంటిదని బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్ వెంకటస్వామి అన్నారు. ప్రతి పేద ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బెల్లంపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండలంలో వివిధ గ్రామాలకు చెందిన 31 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ రూ.63,103 ,596/- లక్షల చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...పేద వారికి కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ ఎంతో అసరగా నిలుస్తుందన్నారు.పేదింటి అమ్మాయి వివాహానికి కుటుంబ సభ్యులు తీవ్రంగా శ్రమిస్తారని, వారికి బాసటగా ఉండడానికి ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ చెక్కులు అందజేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో హరికృష్ణ,తహసిల్దార్ జోష్ణ ,సంబంధిత అధికారులు లబ్ధిదారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## రైతు సమస్యలను అడిగి తెలుసుకుందాం..

ఎమ్మెల్యే గడ్డం వినోద్



**బెల్లంపల్లి,మే14(సూర్యరేఖ)** తాండూరు మండలం మాదారం టౌన్షిప్ గ్రామపంచాయతీలోని పోచంపల్లి గ్రామం ఎన్నో ఏళ్లుగా పోడు వ్యవసాయం చేసుకుంటున్న నిరుపేద రైతులను అటవీ శాఖ అధికారులు అడ్డుకొని అక్రమ కేసులు పెడుతూ రైతులను ఇబ్బంది చేస్తున్నారనే విషయం బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్ వెంకటస్వామి దృష్టికి వచ్చింది. నేరుగా పోచంపల్లి గ్రామానికి వెళ్లి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.గత కొన్ని రోజులుగా మండలంలోని పలు గ్రామాల్లో అటవీ శాఖ అధికారులు పోడు భూములను సాగు చేసుకుంటున్నా వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరిస్తున్నా నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ విషయాన్ని బెల్లంపెల్లి ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్లడంతో ఎమ్మెల్యే స్పందించి గ్రామాన్ని సందర్శించి పోడు భూములను సాగు చేసుకుంటున్నా వారిని నేరుగా అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో రైతులు,అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్‌కు ఇబ్బందులు కలగజేసే వారిపై చర్యలు ఉండవా.!

అధికార పార్టీ నాయకులకు నిబంధనలు వర్తించవా..
మండిపడుతున్న ప్రజలు



**రాజేంద్రనగర్,మే14(సూర్యరేఖ)** ట్రాఫిక్ కి ఇబ్బంది కలుగజేసి సర్వీస్ రోడ్ లను అధికార పార్టీ నాయకులు ఆక్రమించి కటౌట్లు కట్టడం ఏంటని స్థానికంగా ప్రజలు మండిపడుతున్నారు.ఇలాంటి కటౌట్లు కట్టినా అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నిస్తున్నారు.అధికార పార్టీ నాయకులు నిబంధనలు వర్తించవా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.రోడ్డు పక్కన వెహికల్ ఆపితే చాలు చాలానాలు వేసే ట్రాఫిక్ అధికారులు,మరి అధికార పార్టీ వారు రోడ్డునే ఆక్రమించుకొని కటౌట్లు వేస్తే చూసి చూడనట్లు ఉంటారా అంటూ మండిపడుతున్నారు.అదే వేరే పార్టీకి సంబంధించిన బ్యానర్లు గాని,కటౌట్లు గాని ఒక్కరోజులోనే తొలగించే అధికారులు మరి కాంగ్రెస్ పార్టీవి నిలువెత్తు కటౌట్లు రోడ్డును ఆక్రమించి వేస్తే వారికి నిబంధనలు వర్తించవా ఇతర పార్టీలవి తొలగించినట్లే అధికార పార్టీ కూడా తొలగించి మీ వృత్తి ధర్మాన్ని ప్రదర్శించాలని అధికారులను కోరారు.

## నూతన కమిషనర్లుగా నియమితులైన వారితో ప్రమాణ స్వీకారం..



**హైదరాబాద్,మే14(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్ర సమాచార (హక్కు) కమిషన్ కు కొత్తగా నియమితులైన కమిషనర్ల పదవీ స్వీకార కార్యక్రమానికి ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.చీఫ్ కమిషనర్ జి. చంద్రశేఖర్ రెడ్డి నూతన కమిషనర్లుగా నియమితులైన వారితో సచివాలయం బుధవారం ప్రమాణం చేయించారు. హైదరాబాద్ లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆర్ టిఐ నూతన కమిషనర్లుగా నియమితులైన పీవీ శ్రీనివాస రావు,మొహిసినా పర్వీన్,దేశాల భూపాల్,బోరెడ్డి అయోధ్యారెడ్డిలతో వరుసగా ప్రమాణం చేశారుఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నూతన కమిషనర్లకు అభినందనలు తెలియజేశారు.సమాచార హక్కు చట్టం అమలులో కొత్తగా నియమితులైన కమీషనర్లు బాధ్యతతో విధులు నిర్వహించాలని ఉపదేశించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం..



**శివంపేట,మే14(సూర్యరేఖ)** శివంపేట మండలంలోని దొంతి గ్రామానికి చెందినవడ్డే శేఖర్ అకస్మాత్తుగా మృతి చెందాడు.ఈ విషయం తెలుసుకున్న తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా వారి కుటుంబాన్ని పరమర్శించారు.అనంతరం తన సొంత నిధుల నుండి రూ.5 వేలు ఆర్థిక అందజేశారు.శివంపేట మండలంలో పార్టీలకు అతీతంగా అన్ని గ్రామాలలో పేద ప్రజలకు ఆర్థికంగా భరోసా కల్పిస్తున్నానని తెలిపారు.ఆపదలో ఉన్నవారు భయపడవద్దని,పార్టీలకు అతీతంగా పదవి ఉన్నా లేకున్నా ప్రజల కోసం పనిచేస్తున్నానని పబ్బ మహేష్ గుప్త తెలిపారు.మాజీ జెడ్పిటిసి దొంతి గ్రామ బీఆర్ఎస్ పార్టీ తరఫున వారికి ఎల్లవేళలా రుణపడి ఉంటామని,బీద ప్రజల కొరకు సహాయం చేయడంలో ముందు ఉంటున్న జడ్పిటిసికి అన్ని విధాల ఆ భగవంతుడు సహకరించాలని దొంతి భారత రాష్ట్ర సామితి పార్టీ తరఫున వారికి ధన్యవాదాలు తెలియజేసారు.

# బెల్లంపల్లిలో వాహనాలు తనిఖీ చేసిన ఎస్ హెచ్ఓ దేవయ్య





**బెల్లంపల్లి,మే14 (సూర్యరేఖ)** బెల్లంపల్లి అంబేద్కర్ చౌరస్తా వద్ద సీఐ దేవయ్య ఆధ్వర్యంలో వాహనాలు డ్రంక్ డ్రైవ్ నిర్వహించారు.వాహనదారులు ఇన్సూరెన్స్ లైసెన్స్, వంటి సరైన ధ్రువపత్రాలు కలిగి ఉండాలన్నారు. హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని సూచించారు.మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.మైనర్లకు ఎట్టి పరిస్థితుల్లో తల్లిదండ్రులు వాహనాలు నడపడానికి ఇవ్వకూడదని సూచించారు.మైనర్లకు బండ్లు ఇవ్వడం వల్ల,ప్రమాదాలు,జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుంది.కాబట్టి,వారికి లైసెన్స్ రావడం కూడా కష్టమవుతుందని,తల్లిదండ్రులు పిల్లల విషయంలో జాగ్రత్తగా ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వన్ టౌన్ పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

# రాజేంద్రనగర్ ఎమ్మెల్యేను విమర్శించడం మానుకోవాలి


**పార్టీ మెప్పుకోసం ఎమ్మెల్యేపై ఆరోపణలు తగవు..**
**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టి.ప్రేమ్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు ధనుంజయులు**





**రాజేంద్రనగర్,మే14(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్‌ను విమర్శించే స్థాయి ప్రతిపక్ష పార్టీ నాయకులకు లేదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టి.ప్రేమ్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు ధనుంజయ,లు అన్నారు. ఇటీవల మాజీ కౌన్సిలర్,మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ చేసిన వ్యాఖ్యలకు టి.ప్రేమ్ గౌడ్,ధనుంజయ,లు చురుకలంటించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. స్వలాభం ఎమ్మెల్యేను విమర్శించే స్థాయి లేదని అన్నారు.అలాంటి మహానీయుడిని డివిజన్లో ప్రత్యేక నిధులు రప్పించి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశారని గుర్తు చేశారు.రోడ్లు,డ్రైనేజీ మంచినీరు,వీధిదీపాలు వంటి సదుపాయాలను ప్రజలకు కల్పించారని గుర్తుచేశారు. అభివృద్ధి చేసినందుకే నాలుగుసార్లు నియోజకవర్గం ప్రజలు గెలిపించారు కదా అని ప్రశ్నించారు. ప్రజా సమస్యలను తీర్చడంలో ఎమ్మెల్యే ముందుంటారన్నారు.అందుకే నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలుస్తూ వస్తున్నాడన్నారు.మైలార్ దేవులపల్లి డివిజన్ కు దాదాపు రూ.4 కోట్లతో పలు అభివృద్ధి పనుల కోసం నిధులు మంజూరు చేయించారన్నారు.త్వరలోనే పనులు ప్రారంభిస్తారన్నారు.బీఆర్ఎస్ నాయకులు ముందు ఇంటి పరిసరాలలో సమస్యలను పట్టించుకుంటే దాని తర్వాత మిగతా బస్తీ సమస్యల గురించి మాట్లాడితే బాగుంటుందన్నారు. రాజకీయం ఎవరైనా చేయవచ్చునని,పదవి వచ్చింది కాబట్టి చిన్న సమస్యలకు కూడా ఎమ్మెల్యేను విమర్శిస్తే మీకు ఒరిగేది ఏమి ఉండదన్నారు.అధిష్టానం మెప్పుకోసం ఎమ్మెల్యే గురించి మాట్లాడితే లీడర్ కాలేదని,ముందు సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ఆలోచన చేయాలని మిమ్మల్ని కోరుతున్నామన్నారు.ఎమ్మెల్యేను వీడిన తర్వాతనే సమస్యలు గుర్తుకు వచ్చాయా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని ఎమ్మెల్యేను విమర్శించడం మానుకోవాలని సూచించారు.

# షాదీముబారక్,కల్యాణలక్ష్మి పథకం పేదలకు వరం







**చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్**

**శంషాబాద్,మే14(సూర్యరేఖ)** షాదీముబారక్,కల్యాణలక్ష్మి పేదలకు వరమని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ అన్నారు. శంషాబాద్ మున్సిపల్లోని మండల కార్యాలయంలో 53 మంది లబ్ధిదారులకు షాదీ ముబారక్,కళ్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ పంపిణీ చేశారు.పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని ఆయన అన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు పేదింటి ఆడబిడ్డలకు ఆసరాగా నిలుస్తున్నాయని అన్నారు.ఈ పథకాలు వచ్చాక ఆడపిల్లల తల్లిదండ్రులు పెద్దగా ఆర్థిక ఇబ్బందులు పడకుండా తమ కుమార్తెల వివాహాలను వైభవంగా జరిపించుకుంటున్నారని అన్నారు.ని యోజకవర్గంలో ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించేందుకు చొరవ చూపడం జరుగుతుందన్నారు.కష్టం తన వద్దకు వచ్చిన ప్రతి ఒక్కరికీ అండగా నిలుస్తున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ సుష్మా మహేందర్ రెడ్డి,తహశీల్దార్ రవీందర్,దత్ మండల అభివృద్ధి అధికారి మున్ని,మండల పార్టీ సీనియర్ నాయకులు చంద్రారెడ్డి,తన్విరాజు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఆధ్వర్యంలో తేనెటీగల పెంపకంపై శిక్షణ

**యువతి,యువకులు సద్వినియోగ పరచుకోండి**
**ఏరియా పిఎం శ్యాం సుందర్**



**మందమర్రి,మే14(సూర్య రేఖ)** కమ్యూనిటీ డెవలప్మెంట్ ప్రోగ్రాంలో భాగంగా ఏరియాలో సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో యువతీ, యువకులకు తేనె టీగల పెంపకంపై శిక్షణ ఇచ్చి స్వయం ఉపాధి కల్పించేలా ప్రోత్స హిస్తుందని సింగరేణి మందమర్రి ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాం సుందర్ తెలిపారు.జిఎం కార్యాలయంలో బుదవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..సింగరేణి యాజమాన్యం ఉద్యోగుల పిల్లలు,సింగరేణి ప్రాజెక్ట్ ప్రభావిత ప్రాంతాలు, భూ నిర్వాసితులకు,నిరుద్యోగ యువతకు,పరిసర గ్రామాల యువతి యువకులకు,సింగరేణి సేవ సమితి సభ్యులకు,స్వయం ఉపాధి కల్పించేందుకు తేనెటీగల పెంపకంలో శిక్షణను అందించి ప్రోత్సహిస్తుందన్నారు. తేనెటీగల పెంపకం వలన పర్యావరణ అభివృద్ధి జరిగి జీవవై విద్యం పరాగ సంపర్గానికి దోహదం చేస్తుందన్నారు.అంతే కాకుండా స్థానికులకు స్థిరమైన ఆదాయ వనరును అందిస్తుందని,ప్రతి ఒక్కరూ శిక్షణ పొంది స్వయం ఉపాధి పొందాలని కోరారు.ప్రతిపాదిత తేనెటీగల పెంపకం శిక్షణ పూర్తిగా ఉచితంగా ఉంటుందని,ఈ అవకాశాన్ని యువతి యువకు లు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తులను జిఎం కార్యాలయంలోని పర్సనల్ డిపార్టుమెంట్‌లోని సింగరేణి సేవాసమితి,కమ్యూనికేషన్ సెల్ నందు అందచేయాలని కోరారు.

## వృత్తి పనికి అనుమతి ఇప్పించాలని ఎంపీని కలిసిన వడ్డెరలు..





**కొల్చారం,మే14 (సూర్యరేఖ)** వడ్డెర వృత్తి పనికి అనుమతి ఇప్పించాలని రాష్ట్ర వడ్డెర సంఘం అధ్యక్షులు ఎత్తిరి మారయ్య ఆధ్వర్యంలో కొల్చారం మండలానికి చెందిన వడ్డెరలు బుధవారం మెదక్ ఎంపీ రఘునందన్ రావు కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా మారయ్య మాట్లాడుతూ...కొల్చారంలోని స్థానిక గుట్టపై తమ వృత్తిపనైన రాళ్లు కొడుతూ జీవనం సాగిస్తున్న వడ్డెరలకు అధికారులు అభ్యంతరం తెలపడంతో ఉపాధి కోల్పోయి వలస బాట పట్టారని ఎంపీకి వివరించామన్నారు.దీంతో సానుకూలంగా స్పందించిన ఎంపీ సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.అదేవిధంగా జిల్లా అటవీశాఖ అధికారికి, జిల్లా కలెక్టర్ కు సైతం వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వడ్డెర సంఘం సంక్షేమ అధ్యక్షులు ఎత్తరి మారయ్య,మెదక్ జిల్లా వడ్డెర సంఘం అధ్యక్షులు దండుగుల దుర్గ సాయిలు, కొల్చారం మండల అధ్యక్షులు జరుపటి రాజు, శివరాత్రి శ్రీనివాస,దరంగుల మల్లయ్య దండుగుల దుర్గయ్య,తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమం కోసం శ్రమించిన నాయకుడు కేసీఆర్




**మహంకాళమ్మ బోనం ఎత్తిన మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి...**
**అమ్మవారి కృప రాష్ట్రాన్ని పాలిస్తున్న నాయకులను ఉండాలి..**

**నిజాంపేట,మే14(సూర్యరేఖ)** మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో మహంకాళమ్మ ఆలయ మొదటి వార్షికోత్సవంలో భాగంగా చివరి రోజు మహంకాళమ్మ బోనాలను బైండ్ల రాజుల నృత్యాల మధ్య ఘనంగా చేపట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి దంపతులు హాజరై బోనమెత్తి సందడి చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. మున్నూరు కాపు కులస్తుల ఆధ్వర్యంలో ఆలయాన్ని నిర్మించుకొని అమ్మవారిని ప్రతిష్ఠించుకోవడం గొప్ప విషయం అన్నారు. అమ్మవారి కృప ఇప్పుడు పాలిస్తున్న పాలకులపై ఉండాలన్నారు.రైతుల సంక్షేమం కోసం కేసీఆర్ ప్రభుత్వం పాటుపడిందని ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. రైతులు పండించిన వరి ధాన్యాన్ని త్వరత గతిన రైస్ మిల్లులకు తరలించేలా చర్యలు చేపట్టాలన్నారు. రైతులు పండించిన వరి ధాన్యం చివరి గింజ వరకు రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేయాలని ప్రభుత్వాని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలోమాజీ జెడ్పీ వైస్ చైర్మన్ లావణ్య రెడ్డి,మండల అధ్యక్షులు సుధాకర్ రెడ్డి,సొసైటీ చైర్మన్ బాపురెడ్డి, మాజీ ఎంపిటిసి బాలెడ్డి,భాజ చంద్రం,బిఆర్ఎస్ నాయకులుబిజ్జ సంపత్ రంజిత్ గౌడ్ వెంకటస్వామిగౌడ్,ఆకుల మహేందర్ నగేష్ యాదవ్,నాయిని లక్ష్మణ్ మోహన్ రెడ్డి,అబ్దుల్ అజీజ్,నాయిని లక్ష్మణ్ నరేందర్ నాయక్ మావురం రాజు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.




# వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉద్యోగ సంఘం ఎన్నికలలో ఎం.శ్రీనివాస్ యాదవ్ ప్యానెల్ ను గెలిపించాలి



**రాజేంద్రనగర్,మే14** వ్యవసాయ విశ్వవిద్యాలయంలో 30 సంవత్సరాలుగా ఉద్యోగుల సమస్యలపై పోరాడుతున్న తననూ,తన ప్యానెల్ సభ్యులను గెలిపించాలని ఎం.శ్రీనివాస్ యాదవ్ కోరారు. బుధవారం రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల ఆడిటోరియంలో జరిగిన బోధనేతర సిబ్బంది సంఘం సమావేశంలో ఆయన తన ప్యానెల్ సభ్యులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎం.శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ...ఈ నెల 16న ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ గుర్తింపు సంఘం కోసం ఎన్నికలు జరుగుతున్నాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 695 మంది ఉద్యోగులు 12 కేంద్రాలలో జరుగుతున్న పోలింగ్ లో ఓటు వేయనున్నారని తెలిపారు.వారందరు పనిచేస్తున్న వారికే ఓటు వేయాలన్నారు.శ్రీనివాస్ యాదవ్ అంటే ఒక నమ్మకం అని అందుకే 30 సంవత్సరాలుగా తాను వర్సిటీ ఎంప్లాయిస్ అసోసియేషన్ కు ఎక్కువ సార్లు అధ్యక్షునిగా పనిచేశానన్నారు.ఉద్యోగులు కష్టాలలో ఉంటే వారిని ఆదుకోవడానికి ఎల్లప్పుడు ముందుం టానన్నారు.విశ్వవిద్యాలయంలో ఉద్యోగులకు హెల్త్ సెంటర్లో వైద్యం అందేలా చూసానని గుర్తు చేశారు.ఉద్యోగులకు ఇబ్బందులు లేకుండ బస్సు సర్వీసులను ఏర్పాటు చేయించానన్నారు.గతంలో వైస్ చాన్సలర్లుగా పనిచేసిన వారు ఉద్యోగులను ఇబ్బందికి గురి చేస్తే పోరాడటం జరిగిందన్నారు. ఉద్యోగుల కష్ట సమయాలలో అందుబాటులో ఉండేవారినే గెలిపించాలన్నారు.ప్లాట్ల బిజినెస్ లు, చిట్టీల బిజినెస్ లు చేస్తు ఉద్యోగులను పట్టించు కోని వారి మాయమాటలు నమ్మవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ ప్రెసిడెంట్ గా పోటీ చేస్తున్న ఎం.రాజు ఉపాధ్యక్షుడుగా పోటీ చేస్తున్న ఎం.దశరథ్,ప్రధాన కార్యదర్శిగా పోటీ చేస్తున్న ఎస్.జయరామ్ సంయుక్త కార్యదర్శిగా పోటీ చేస్తున్న జి.పరమేశ్ కార్యనిర్వాహక కార్యద ర్శిగా పనిచేస్తున్న ఎస్.రవీందర్ రెడ్డి,సాంస్కృతి క,క్రీడల కార్యదర్శిగా పనిచేస్తున్న ఎం.శ్రీనివా సరెడ్డి సాంకేతిక విభాగం కార్యదర్శిగా పనిచేస్తున్న జి.సులోచన కోశాధికారిగా పనిచేస్తున్న ఎస్.కె నజీర్,లు ప్రసంగించారు. సమావేశంలో వర్సిటీ బోధనేతర సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సన్మానం




**మెదక్,మే14(సూర్యరేఖ)** మెదక్ జిల్లా విద్యాశాఖ వారి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించినటు వంటి ప్రతిభ పురస్కారాలలో భాగంగా ఈ సంవత్సరం నిర్వహించిన పదవ తరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాల్లో భాగంగా 550 కి పైన మార్కులు సాధించినటువంటి విద్యార్థులకు మెదక్ జిల్లా విద్యాశాఖ తరఫున రాధా కిషన్(డీఈవో) ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆడిటోరియంలో పదవ తరగతి విద్యార్థుల ప్రతిభ పురస్కారాలు అందజేయడం జరిగింది.వివిధ పాఠశాలల విద్యార్థిని,విద్యార్థులు విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మెదక్ పార్లమెంటు సభ్యులు రఘునందన్ రావు మాట్లాడుతూ..నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు అని తెలియజేస్తూ..విద్యార్థికి ఏ విషయంపైన మక్కువ ఉందో ఆయా రంగాలలో రాణించాలని వారికి తల్లిదండ్రుల ప్రోత్సాహం ఆయా రంగాలలో అందించాలని విద్యార్థులను సూచించారు. ఎటువంటి పని ఒత్తిడికి గురి చేయకుండాపై చదువులు చదువుకోవడానికి తల్లిదండ్రులు అలాగే ఉపాధ్యాయులు సహకరించాలని తెలియజేయడం జరిగింది. అదేవిధంగా వచ్చే సంవత్సరం పదవ తరగతి ఫలితాల్లో మన మెదక్ జిల్లాను మొదటి స్థానంలో ఉంచి జిల్లాకు మంచి పేరు తేవాలని ఈ సందర్భంగా రఘునందన్ రావు కోరడమైనది.ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల విద్యార్థులు,ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

## వ్యవసాయ వర్సిటీ నాన్ టీచింగ్ ఎన్నికలలో మహేశ్ ప్యానెల్ ను గెలిపించాలి..



**రాజేంద్రనగర్,మే14(సూర్యరేఖ)** వ్యవసాయ విశ్వవిద్యాలయం నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ గుర్తింపు సంఘం కోసం పోటీ పడుతున్న తన ప్యానెల్ ను గెలిపించాలని అధ్యక్షునిగా పోటీ చేస్తున్న పి.మహేశ్ కోరారు. బుధవారం వ్యవసాయ విశ్వవిద్యాలయం క్యాం టీన్ ప్రాంగణంలో ఆయన విలేకరులతో మాట్లాడారు.20 సంవత్సరాలుగా అసోసియేషన్ కు ఉపాధ్యక్షునిగా పనిచేస్తున్నానన్నారు.ఉద్యోగులు చాలా కాలంగా హెల్త్ ఇన్సూరెన్స్ లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని తమ ప్యానెల్ ను గెలిపిస్తే ప్రతి ఉద్యోగికి హెల్త్ ఇన్సూరెన్స్ కార్డులు ప్రభుత్వం నుంచి ఇప్పించేలా కృషి చేస్తామన్నారు.ఉద్యోగుల ప్రమోషన్లు, ట్రాన్స్ఫర్ ల విషయంలో సీనియారిటీ ప్రకారం అవకాశాలు కల్పించేలా చూస్తానన్నారు. ఉద్యోగులు అనేక సమస్యలతో ఉన్నారని,వారి సమస్యల న్నింటిని పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు.ఈ ఎన్నికలు మంచికి చెడుకు మధ్య జరుగుతున్న ఎన్నికలన్నారు.ప్రతి ఉద్యోగి మహేశ్ ప్యానెల్ లో పోటీ చేస్తున్న వారిని గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అసోసియేట్ ప్రెసిడెంట్ గా పోటీ చేస్తున్న ఎస్.శ్రీనివాస్ ఉపాధ్యక్షునిగా పోటీ చేస్తున్న ఎం.క్రిష్ణ,సంయుక్త కార్యదర్శిగా సీహెచ్.శ్రీధర్ లు పాల్గొన్నారు.

## గూడెం సంతోష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బంధుమిత్రులు..




**బండ్లగూడ,,మే14 (సూర్యరేఖ)** బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ గంధంగూడ ప్రాంతానికి చెందిన గూడెం సంతోష్ జన్మదిన వేడుకలను బుధవారం రాత్రి హైదర్ షాకోట్ లోని సిగ్నేచర్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు.కుటుంబ సభ్యులతో పాటు బంధుమిత్రులు శ్రేయోభిలాషులు సంతోష్ ను ఘనంగా సన్మానించి కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలు సుఖశాంతలతో ఉండాలని పెద్దలు ఆశీర్వదించారు.

## ఈ నెల 20 న జరుగబోయే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

**సమ్మె పోస్టర్ ను ఆవిష్కరించిన హమాలి వర్కర్స్ ఏఐటియూసి నేతలు**

**కోరుట్ల :** స్వాతంత్రం నాకు పూర్వం బ్రిటిష్ పాలకులతో పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి మోడీ ప్రభుత్వం నాలుగు కోడలుగా విభజించి కార్పోరేట్ సంస్థల యజమానులకు అనుకూలంగా మార్చటాన్ని వ్యతిరేకిస్తూ భారతదేశంలోని జాతీయ రాష్ట్ర కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు ఈనెల 20 తారీకు లో దేశవ్యాప్త సమ్మెలో భాగంగా అసంఘటిత రంగంలోని సివిల్ సప్లై హమాలీ, గోడం హమాలి, వ్యవసాయ మార్కెట్ హమాలి, బజార్ హమాలీలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఏఐటియూసీ జిల్లా అధ్యక్షులు సుతారి రాములు పిలుపు నిచ్చారు.ఈ మేరకు బుధవారం రోజున కోరుట్ల, మెట్ పల్లి డివిజన్ కేంద్రంలోని సివిల్ సప్లై బియ్యం గోదాముల వద్ద హమాలి కార్మికులచే దేశ వ్యాప్త సమ్మె పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుతారి రాములు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రెండవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రధాని అంబానీ, ఆదాని లాంటి కార్పోరేట్ శక్తులకు అనుకూలంగా మార్చే విధానాన్ని పార్లమెంట్లో అమలు చేయకుండా కార్మిక సంఘాలు నిరోధిస్తున్నాయి. ఈ చట్టాలు అమల్లోకి వస్తే 8 గంటలకు బదులు 12 గంటలు పని చేయాలని సామాజిక భద్రత లేకుండా పోతుందని వేతనాలు పెంచకుండా సమ్మెలు నివారించడానికి యజమానులకు ఉపయోగపడుతుందని అన్నారు.. దేశంలోని ఉద్యోగ కార్మిక సంఘాలు వ్యతిరేకిస్తున్నందున వెంటనే ఈ నాలుగు లేబర్ కోడలు రద్దు చేయాలని కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలని దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరారు.. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు రమేష్, నరసయ్య, ఇస్తారు రాజు, హమాలి కార్మికులు పాల్గొన్నారు

## వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి

**వసపర్తి :** పెద్ద మందడి మండలం, అమ్మపల్లి బండకాడిపల్లి తండా కి చెందిన జరిగిన పాత్లవత్ గోవిందు నాయక్ కుమారుడు శ్రీను నాయక్ ల లావణ్య వివాహానికి హాజరైన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించి శు భాకాంక్షలు తెలియజేశారు.



## యూత్‌ని ఆకట్టుకునేలా 'వర్జిన్ బాయ్స్' టీజర్

'వర్జిన్ బాయ్స్' టీజర్ విడుదలైంది. గీతానంద్, మిత్రా శర్మ జంటగా నటిస్తున్న ఈ రొమాంటిక్ కామెడీలో శ్రీహాన్, రోనీత్, జెన్నిఫర్, అన్షుల, సుజిత్ కుమార్, అభిలాష్‌లు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. దయానంద్ దర్శకత్వంలో రాజా దరపునేని నిర్మాణంలో రాజ్‌గురు ఫిల్మ్స్ బ్యానర్‌పై ఈ చిత్రం రూపొందింది. టీజర్‌లో యూత్‌ఫుల్ ఎనర్జీ, కలర్‌ఫుల్ విజువల్స్, ఫ్రెష్ వైబ్స్ ఆకట్టుకుంటున్నాయి. స్మరణ్ సాయి సంగీతం టీజర్‌కు జోష్‌ను జోడించగా, వెంకట ప్రసాద్ సినిమాటోగ్రఫీ ఎనర్జిటిక్‌గా ఉంది. మార్తాండ్ కె వెంకటేష్ ఎడిటింగ్ టీజర్‌ను క్రిస్పీగా, ఆకర్షణీయంగా మలిచింది. గీతానంద్, మిత్రా శర్మ కెమిస్ట్రీ టీజర్‌లో హైలైట్‌గా నిలుస్తుంది. హాస్యం, రొమాన్స్, ఎమోషన్స్‌తో నిండిన ఈ కథ ఆధునిక రిలేషన్‌షిప్స్‌ను సరికొత్త శైలిలో చూపించనుంది. బిగ్ బాస్ ఫేమ్ శ్రీహాన్ కామెడీ టైమింగ్, క్యారెక్టర్ టీజర్‌లో సందడి చేస్తున్నాయి, ఇంకా ఎక్కువ ఫన్‌ను సినిమాలో ఆశించవచ్చని తెలుస్తోంది. డైలాగ్స్, సీన్స్‌లో ఫన్ ఎలిమెంట్స్ యూత్‌ను ఆకర్షిస్తున్నాయి. ఈ సమ్మర్‌లో 'వర్జిన్ బాయ్స్' థియేటర్లలో యూత్‌ను అలరించే ఫుల్ ఎంటర్‌టైనర్‌గా నిలవనుందని మేకర్స్ ధీమాగా ఉన్నారు. నిర్మాత రాజా దరపునేని మాట్లాడుతూ, "'వర్జిన్ బాయ్స్' యూత్‌కు బాగా కనెక్ట్ అవుతుంది. గతంలో వచ్చిన యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్స్‌ను మించేలా, రొటీన్‌కు భిన్నంగా ఈ చిత్రాన్ని తీర్చిదిద్దాం. యూత్ ఈ సినిమాతో తప్పకుండా రిలేట్ అవుతారు," అని అన్నారు.




## మన వ్యతిరేక దేశాలకు వెళ్లకండి హీరో నిఖిల్ సిద్ధార్థ్

టాలీవుడ్ యంగ్ హీరో నిఖిల్ సిద్ధార్థ్ ప్రస్తుతం స్వయంభూ మూవీలో నటిస్తున్నారు. ఈ మూవీలో సంయుక్త మీనన్ హీరోయిన్‌గా నటిస్తోంది. పాన్ ఇండియా రేంజ్‌లో తెరకెక్కుతున్న ఈ భారీ చిత్రానికి భరత్ కృష్ణమాచారి దర్శకత్వం వహిస్తున్నారు. ప్రస్తుతం ఈ మూవీ శరవేగంగా షూటింగ్ జరుగుతోంది. ఇక సినిమాల సంగతి పక్కనపెడితే నిఖిల్ తాజాగా చేసిన ట్వీట్ నెట్టింట వైరల్‌గా మారింది. ఇంతకీ అదేంటో చూసేద్దాం. ఇండియా-పాకిస్తాన్ యుద్ధం నేపథ్యంలో నిఖిల్ సిద్ధార్థ్ ట్వీట్ చేశారు. పాక్‌కు మద్దతుగా టర్కీ నిలవడంపై నిఖిల్ ఫైరయ్యారు. ఇకపై ఎవరూ కూడా టర్కీని సందర్శించవద్దని భారతీయులను కోరారు. టర్కీలో భారతీయులు ప్రతి సంవత్సరం బిలియన్ల డాలర్లు ఖర్చు చేస్తారని.. భారత్‌కు వ్యతిరేకంగా వ్యవహరించే దేశాల కోసం డబ్బు ఖర్చు చేయాల్సిన అవసరం లేదన్నారు. విహారయాత్రల కోసం అలాంటి దేశాలకు మనం వెళ్లాల్సిన అవసరం లేదని తెలిపారు. పాక్‌తో తాము సత్సంబంధాలు కొనసాగిస్తామని టర్కీ ప్రెసిడెంట్ ఎర్గోడాన్ చేసిన కామెంట్స్‌పై ఓ నెటిజన్స్ పోస్ట్ చేశాడు. దీనిపై టాలీవుడ్ హీరో నిఖిల్ రియాక్ట్ అయ్యారు. ప్రస్తుతం ఈ ట్వీట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. కాగా.. ఇటీవల పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత ఇండియా-పాకిస్తాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. పాక్‌లోని ఉగ్ర స్థావరాలపై భారత సైన్యం మెరుపు దాడులు చేసింది. ఆ సమయంలో పాకిస్తాన్‌కు మద్దతుగా టర్కీతో పాటు చైనా కూడా సాయం చేశాయి. ఈ నేపథ్యంలోనే ఇప్పటికే టర్కీ యాపిల్స్‌ను సైతం దిగుమతి చేసుకోవడం ఆపేశారు.

## ఉస్తాద్ భగత్ సింగ్‌పై క్రేజీ అప్‌డేట్.. చిత్రంలో పవన్ ఏ పాత్రలో కనిపించనున్నారంటే..!

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇప్పుడు రాజకీయాలతో బిజీగా ఉన్నాడు. అయితే గతంలో తాను కమిటైన సినిమాలు కొన్నాళ్లుగా పెండింగ్‌లో ఉన్నాయి. ఇప్పుడు తాను అంగీకరించిన ప్రాజెక్టులను ఒక్కొక్కటిగా అన్ని పూర్తి చేసే పనిలో ఉన్నాడు. ఇప్పటికే 'హరిహర వీరమల్లు' చిత్ర షూటింగ్‌ను పూర్తి చేసిన పవన్, ఇక 'ఓజీ'ని కూడా వీలైనంత త్వరగా ముగించే పనిలో ఉన్నాడు. వెంట వెంటనే డేట్స్ కేటాయించి తన సినిమాలను పూర్తి చేయాలని చూస్తున్నాడు. మరోవైపు పవన్ కళ్యాణ్ %-% హరీష్ శంకర్ కాంబినేషన్‌లో 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రం రూపొందనుంది. గబ్బర్ సింగ్ చిత్రం తర్వాత వారిద్దరి కాంబోలో రాబోతున్న ఈ చిత్రంపై అందరిలో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ మూవీ కోసం పవన్ సెట్‌లో అడుగు పెట్టబోతున్నారన్న వార్త బయటకు రావడంతో ఎప్పుడు ఈ చిత్రం మొదలు పెడతారని ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా చూస్తున్నారు. అయితే తాజా సమాచారం ప్రకారం ఈ షూటింగ్ జూన్ 12 నుండి ప్రారంభం కానుందని అంటున్నారు. ఇక ఎట్టి పరిస్థితుల్లో 2026 ఫస్ట్ హాఫ్‌లో సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చేలా ప్లాన్ చేస్తున్నట్టు తెలుస్తుంది. ఈ చిత్రానికి కూడా పవన్ భారీగా డేట్స్ కేటాయించినట్లు తెలుస్తోంది. మరోవైపు ఈ చిత్రానికి సంబంధించిన ప్రీ-ప్రొడక్షన్ పనులు ఫుల్ స్పీడుగా జరుగుతున్నాయట. తాజాగా ఈ మూవీకి సంబంధించిన ఆసక్తికర విషయం ఒకటి నెట్టింట వైరల్ అవుతుంది. గతంలో తమిళ హిట్ తేరి రీమేక్‌గా ఈ చిత్రం రూపొందుతుందని వార్తలు రాగా, ఇప్పుడు హరీష్ శంకర్ స్క్రిప్ట్‌లో సీరియస్ మార్పులు చేస్తున్నట్టు తెలుస్తుంది.ఆపరేషన్ సింధూర్ నేపథ్యంలో ఒక సైనికుడి హీరోయిజం, దేశభక్తితో కూడిన కథని రాస్తున్నాడని ఫిలిం నగర్ లో జోరుగా చర్చ నడుస్తుంది. పవన్ కళ్యాణ్ రియల్ లైఫ్ జనసేన ఇమేజ్‌ని, సైనికుడి పాత్రతో మిక్స్ చేసి, డైలాగ్స్‌లో రాజకీయ సెటైర్లు, మాస్ ఎలిమెంట్స్‌ని జోడించి ఫ్యాన్స్‌కి పిచ్చెక్కిపోయేలా హరీష్ శంకర్ కసరత్తులు చేస్తున్నాడట. ఈ సినిమాలో యంగ్ బ్యూటీ శ్రీలీల హీరోయిన్‌గా నటించనుంది. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాను మైత్రి మూవీ మేకర్స్ ప్రొడ్యూస్ చేస్తున్నారు.





## 'పెద్ది' గురించి చెప్పి హైప్ పెంచిన రామ్ చరణ్

రామ్ చరణ్ మైనపు విగ్రహం.. రీసెంట్ గా లండన్ లోని మేడమ్ టుస్సాడ్స్ మ్యూజియంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం కోసం కుటుంబంతో కలిసి చరణ్ అక్కడికి వెళ్లాడు. విగ్రహావిష్కరణ పూర్తి కాగానే యూకేలోని తన అభిమానులని కలిసి ముచ్చటించాడు. 'పెద్ది' విశేషాలు చెప్పి హైప్ పెంచేశాడు. అభిమానులతో మాట్లాడిన చరణ్.. 'పెద్ది' సినిమా రంగస్థలం కంటే గొప్పగా ఉండబోతుంది. మామూలుగా అన్ని సినిమాలకు ఇలా చెప్పను. కానీ ఈసారి రాసిపెట్టుకోండి' అని చెప్పాడు. దీంతో అక్కడున్న ఫ్యాన్స్ అరిచి గోలగోల చేశారు. ఇందుకు సంబంధించిన వీడియో ఇప్పుడు వైరల్ అవుతోంది. ఇదివరకే రిలీజ్ చేసిన 'పెద్ది' గ్లిం?ప్స్ కి మంచి రెస్పాన్స్ వస్తోంది. మరీ ముఖ్యంగా చివరలో వచ్చే క్రికెట్ షాట్ అందరికీ తెగ నచ్చేసింది. ఈ సందర్భంగా లండన్ లో ఫ్యాన్స్.. ఓ బ్యాట్ ని రామ్ చరణ్ కి బహుకరించారు. ఈ మూవీ వచ్చే ఏడాది మార్చి 27న థియేటర్లలోకి రానుంది. బుచ్చిబాబు దర్శకుడు కాగా.. జాన్వీ కపూర్ హీరోయిన్ గా నటిస్తోంది.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,